జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 6 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

## మరోసారి విదేశీ పర్యటనకు మంత్రి నారా లోకేశ్



- భారీ పెట్టుబడులే టార్గెట్
- రాష్ట్రానికి పెట్టుబడుల కోసం మంత్రి లోకేశ్ విదేశీ పర్యటన
- డిసెంబర్ 6 నుంచి 10 వరకు అమెరికా, కెనడాలో టూర్
- పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశం కానున్న లోకేశ్
- కూటమి ప్రభుత్వం వచ్చాక లోకేశ్ కు ఇది రెండో అమెరికా పర్యటన

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. డిసెంబర్ 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఆయన అమెరికా, కెనడా దేశాల్లో పర్యటించనున్నారు. పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులతో సమావేశమై రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరించను న్నారు. పర్యటనలో భాగంగా డిసెంబర్ 6న లోకేశ్ అమెరికాలోని డల్లాస్‌లో జరిగే తెలుగు డయాస్పోరా సమావేశంలో - మిగతా3లో



## శాంతిపక్షానే భారత్..

- పుతిన్‌కు మోదీ స్పష్టీకరణ
- తటస్థంగా కాదు.. శాంతి వైపు ఉన్నాం
- ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుంది
- దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉంది
- చర్చల, దౌత్యం ద్వారా ఉక్రెయిన్ సంక్షోభానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని
- ఆ సంక్షోభానికి శాంతియుత పరిష్కారాన్ని ఆశిస్తున్నాం
- ఉక్రెయిన్‌తో కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు శాంతియుత పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నాం

## కష్టంగా కాదు.. ఇష్టంగా చదవండి

- మూడేళ్లల్లో ఏపీ విద్యా విధానానికి దేశంలోనే గుర్తింపు దక్కాలి
- పావలా వడ్డీకే విదేశీ విద్య రుణాలు
- పిల్లల్లో నైపుణ్యాలను గుర్తించి మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలి
- విద్యాశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తోన్న మంత్రి లోకేష్‌కు అభినందనలు
- మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



**పార్వతిపురం**

మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్ విద్యా విధానానికి దేశంలోనే గుర్తింపు దక్కాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యకు, విదేశీ విద్యకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దీని కోసం 'కలలకు రెక్కలు' పథకాన్ని ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్%-%3.0 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సీఎం చంద్రబాబు పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటించారు. ఈ జిల్లాలోని పాలకొండ నియోజకవర్గం, భామిని గ్రామంలో ఏపీ మోడల్ హైస్కూల్లో జరిగిన పీటీఎం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేరెంట్, టీచర్, విద్యార్థులతో సీఎం మాట్లాడారు. మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన వివిధ ల్యాబ్స్ ను పరిశీలించారు. అలాగే క్లిక్కర్ టూల్ ద్వారా విద్యార్థులకు ఎలాంటి బోధన చేస్తున్నారనే అంశాన్ని స్వయంగా పిల్లలతో - మిగతా3లో



## హిడ్మా హత్యకు ఆ నలుగురే కారణం

- మావోయిస్టుల సంచలన లేఖ
- హిడ్మాది పక్కా హత్య అని మావోయిస్టుల లేఖ
- దేవ్ జీ సమాచారం ఇవ్వలేదని స్పష్టం చేసిన పార్టీ
- విజయవాడ వ్యాపారుల వల్లే హిడ్మా హత్య జరిగిందని వెల్లడి



## మమ్మల్ని క్షమించండి

- డిసెంబర్ 10 నుంచి యథావిధిగా సర్వీస్‌లు..!
- 'కొన్ని రోజులుగా విమాన సర్వీస్‌ల విషయంలో అంతరాయాలు చూస్తున్నాం.
- ముంబై, ఢిల్లీ విమానాశ్రయాల్లో భారీగా ప్రయాణికులు నిరీక్షిస్తున్న అయోమయ పరిస్థితులు
- ఓవైపు నష్టాలు.. మరోవైపు ప్యాసింజర్స్ కష్టాలపై శుక్రవారం ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బెర్స్ కీలక ప్రకటన

## లైబ్రరీ నిండుగా పుస్తకాలు, 25 కంప్యూటర్లు అందిస్తా




- మెగా పేరెంట్స్ సమావేశాలతో మెరుగైన ఫలితాలు
- విద్యార్థులను దేశానికి పనికొచ్చే శక్తులుగా తయారు చేయాలి
- చిలకలూరిపేట శారదా జడ్పీ హైస్కూల్ మెగా టీచర్స్ -పేరెంట్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**చిలకలూరిపేట**

'తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సుహృద్భావ సంబంధాలుండాలి. వారి మధ్య ఎంతటి మంచి వాతావరణం ఉంటే పిల్లల్లోనూ అట్లాంటి పాజిటివ్ దక్పథం ఏర్పడుతుంది. జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణ అనేది ప్రతి ఒక్కరికీ అవసరం. మీ వ్యక్తిత్వం లేదా చదువు విషయాల్లో గురువులు ఒక దెబ్బ వేస్తే దాన్ని సీరియస్ గా తీసుకోవల్సిన అవసరం లేదు. అవి మనం ఆకాశమంత ఎదిగిన తర్వాత గురువు ఆశీర్వాదాలుగా గుర్తుండిపోతాయ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. పాఠశాలల్లోని - మిగతా3లో



## సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్‌తో ఐఅండ్‌పీఆర్ డైరెక్టర్ సమావేశం

**అమరావతి**

సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్‌ను సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక మీడియా అకాడమీ కార్యాలయంలో జరిగిన యీ సమావేశంలో అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన పలు కార్యక్రమాల వివరాలను ఛైర్మన్ వివరించారు. అకాడమీ నిర్వహణ పై పలు అంశాలపై చర్చించారు. డైరక్టర్ విశ్వనాథన్ కు సి.ఆర్.మీడియా కార్యాలయం వద్ద సెక్రటరీ వి. మణిరాం, మేనేజర్ ఎం. భాస్కర నారాయణ స్వాగతం పలికారు. సమావేశం అనంతరం కార్యాలయ సిబ్బందిని డైరక్టర్‌కు సెక్రటరీ మణిరాం పరిచయం చేశారు. ఈ కార్యక్రమం లో ఛైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి ఎస్. శ్రీనివాస జీవన్, అకాడమీ అకౌంట్స్ అధికారి జి. శాంతారాం, లైబ్రేరియన్ వి.శేఖర్, ఇతర సిబ్బంది జాలి రెడ్డి, ఆదిత్య లు పాల్గొన్నారు.



## పాన్ మసాలాపై కొత్త సెస్సు..

- బిల్లుకు లోక్ సభ ఆమోదం
- పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు
- జాతీయ భద్రత, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఉపయోగించాలని నిర్ణయం
- సెస్సును రాష్ట్రాలతో కలిసి పంచుకుంటామని వెల్లడి

# పవన్ ఫ్యూచర్ ప్లాన్స్...

**కాకినాడ :** కూటమిలో ఆయనే కీలకం. ముగ్గురు మంత్రులు, 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు. ఇప్పుడు ఆయన బలం ఇదే. రాబోయే రోజుల్లో రాజకీయంగా ఇంకా బలపడాలనుకుంటున్న సేనాని..తన సైన్యం బలాన్ని మరింత పెంచుకునే పనిలో పడ్డారు. అందుకోసం ఏకంగా ఫైవ్ పాయింట్ ఫార్ములా రెడీ చేశారట. గల్లీ టు ఢిల్లీ..లోకల్ టు లోక్‌సభ వరకు..పార్టీకి ఓ స్ట్రక్చర్ ఉండేలా కమిటీల ఏర్పాటుకు రెడీ అయ్యారట.అధికారంలో ఉన్నామని రిలాక్స్ అవడం లేదు. తాను పని చేస్తున్నారు. పార్టీని బలోపేతం చేయాలని కలలు కంటున్నారు. పది కాలాల పాటు జనసేన పార్టీ ఉండేలా.. స్పెషల్ మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్. పార్టీకి బలమైన పునాదులు వేసే దిశగా..గ్రామ స్థాయి నుంచి లోక్‌సభ ఎంపీ వరకు..అన్ని స్థాయిల్లో బలమైన కమిటీల ఏర్పాటుకు మిషన్ స్టార్ట్ చేయబోతున్నారట.కూటమిగా పవర్‌లోకి వచ్చి 15 నెలలు అయిపోతున్న టైమ్‌లో ఫ్యూచర్ పాలిటిక్స్‌పై ఫోకస్ పెట్టారు. తనతో సహా గెలిచిన 21 మంది ఎమ్మెల్యే సీట్లను, రెండు పార్లమెంట్ స్థానాలను తిరిగి నిలబెట్టుకోవడంతో పాటు..రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో క్యాడర్, లీడర్ల బలోపేతం కోసం స్పెషల్ యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. గ్రామ, మండల, నియోజకవర్గాల వారీగా ఐదుగురు సభ్యులతో కూడిన ఫైవ్ మెన్ కమిటీలు వేసేందుకు సిద్ధమవుతున్నారట పవన్. ఈ కమిటీ ఇటు జనసేన పార్టీ కోసం పని చేయడంతో పాటు..అటు అభివృద్ధి కోసం తమవంతు ప్రయత్నం చేసేలా రూపకల్పన చేస్తున్నారట.జనసేన క్యాడర్, లీడర్లు..పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. అభివృద్ధిలో, మౌలిక వసతుల ఏర్పాటులో క్రియాశీలకంగా పనిచేసేలా క్యాడర్, లీడర్లను మోటివేట్ చేస్తూ వస్తున్నారు పవన్. అందులో భాగంగా ఐదుగురు సభ్యుల కమిటీని తెరమీదకు తెచ్చారట. గ్రామ, మండల, శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిల్లో ఐదుగురు సభ్యులతో కమిటీలు వేస్తామంటున్నారు. ఈ కమిటీ పార్టీ కార్యక్రమాల నిర్వహణతో పాటు అభివృద్ధి పనుల్లోనూ పాల్గొనేలా చేయాలని భావిస్తున్నారు. ప్రతి కమిటీలోనూ మహిళల ప్రాతినిధ్యం తప్పనిసరి అని, ఒకరు లేదా ఇద్దరు



వీర మహిళలకు చోటు కల్పించాలని అనుకుంటున్నారుపిఠాపురం నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా ఐదుగురు సభ్యులతో కమిటీ వేయగా..ఆ కమిటీ పనితీరును పరిశీలించాక..మిగతా అన్ని ప్రాంతాల్లో కమిటీలు వేయాలని పవన్ డిసైడ్ అయ్యారట. సేమ్‌టైమ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, వివాదాల పరిష్కారానికి కూడా..కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ వింగ్‌ను కూడా ఏర్పాటు చేయబోతున్నారట.పైలెట్ ప్రాజెక్టుగా మొదట ఐదుగురు సభ్యుల కమిటీని పిఠాపురం నుంచి ప్రారంభించారు. పిఠాపురంలో ఆరు నెలల పాటు పరిస్థితులను గమనించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధంగా పార్టీని బలోపేతం చేసేందుకు నేతలకు ప్రత్యేక బాధ్యతలను అప్పచెప్పినట్లు సమాచారం. పిఠాపురం మోడల్‌ను త్వరలో మిగతా నియోజకవర్గాల్లో కూడా అమలు చేయబోతున్నారట. ఫ్యూచర్ బేస్డ్ పొలిటికల్ ప్లాన్స్‌లో భాగంగా పార్టీ స్ట్రక్చర్‌పై పవన్ పెడుతున్న ఫోకస్ ఇంట్రెస్టింగ్‌గా మారింది. పిఠాపురం ఎమ్మెల్యేగా ఉన్న ఆయన..తన సీటును పదిలం చేసుకునేందుకు పార్టీకి బలమైన పునాదులు వేసేలా ప్లాన్ స్టార్ట్ చేశారటగోదావరి జిల్లాలను తన రాజకీయ క్షేత్రానికి కేంద్రంగా మార్చుకునేలా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడున్న బలం చెక్కుచెదరకుండా ఉండాలంటే..భవిష్యత్‌లో పార్టీ ఇంకా బలపడి ఎదగాలంటే..ప్రజలకు మరింత దగ్గర కావాలన్నది పవన్ వ్యూహమంటున్నారు. అందుకే ఫైవ్ మెన్ కమిటీలను ఏర్పాటు చేసే ఆలోచనకు శ్రీకారం చుట్టారట. పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు మాస్టర్ స్కెచ్ రెడీ చేస్తున్నారట పవన్. పంచసూత్ర ద్వారా పవన్ పార్టీని ఎలా బలోపేతం చేస్తారో..ఆ కమిటీలు పార్టీ యాక్టివిటీని, డెవలప్‌మెంట్‌ను ఎలా బ్యాలెన్స్ చేస్తాయో చూడాలి

# పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

**విజయవాడ :** ధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం, 2014లోని 5(2) సెక్షన్‌ను సవరించే ప్రతిపాదనకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ సవరణ బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదం తర్వాత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. పార్లమెంట్ ఆమోదం అనంతరం అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఈ ప్రక్రియ రెండు వారాల్లో పూర్తి కావచ్చని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 5(2) సెక్షన్ ప్రకారం, హైదరాబాద్‌ను 10 సంవత్సరాలు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా పేర్కొన్నారు. అయితే, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని పేరు ఎక్కడా పేర్కొనలేదు, కేవలం "రెసిడ్యువరీ ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్" అని మాత్రమే పేర్కొన్నారు. ఈ లోపం వల్ల రాజధాని విషయంలో చట్టపరమైన అస్పష్టత ఏర్పడింది. 2015లో టీడీపీ ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించినా, గెజిట్ నోటిఫికేషన్ జారీ కాలేదు. అసెంబ్లీలో అమరావతిని ప్రతిపక్ష నేతగా జగన్ కూడా ఆమోదించడంతో ఇక రాజధాని సమస్య ఉండదనుకున్నారు.కానీ 2019-2024 మధ్య జగన్ సీఎం అయ్యాక మూడు రాజధానుల విధానం తెరపైకి తెచ్చారు. అమరావతి ప్రాజెక్టును నిలిపివేశారు. దీనికి వ్యతిరేకంగా అమరావతి రైతులు తీవ్ర పోరాటం చేశారు. న్యాయపరంగా కూడా జగన్ ప్రయత్నాలు సాధ్యం కాలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అమరావతిని ఏకైక రాజధానిగా ప్రకటించడంతో, చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరింది. మే 8, 2025న ఏపీ కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమరావతిని రాజధానిగా చట్టంలో చేర్చాలి అనే ప్రతిపాదన ఆమోదించారు. ఈ ప్రతిపాదనను కేంద్రానికి పంపారు. తాజా సమాచారం ప్రకారం, కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఈ సవరణకు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు ప్రక్రియ వేగవంతం చేస్తున్నారు.కేబినెట్ సమావేశంలో ఆమోదం తర్వాత, సవరణ బిల్లును వింటర్ సెషన్‌లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు.



బిల్లు రెండు సభల్లో ఆమోదం పొందిన తర్వాత, అమరావతిని రాజధానిగా ప్రకటిస్తూ గెజిట్ విడుదల చేస్తారు. ఈ ప్రక్రియ రెండు వారాల్లో పూర్తి కావచ్చని అంచనా. అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో అమరావతికి గెజిట్ వస్తే రైతులు మరితం ధైర్యంగా భూములు ఇచ్చే అవకాశం ఉంది.

వైసీపీ స్టాండ్ ఏంటీ

రాష్ట్ర విభజన చట్టంలోని పదేళ్లకు మించకుండా ఏపీ, తెలంగాణకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కొనసాగింది. ఆ గడువు ముగియడంతో తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతోంది. ఇప్పుడు విభజన చట్టాన్ని సవరిస్తే ఏపీకి కొత్త రాజధాని ఏర్పాటవుతుంది. అప్పుడు అమరావతి అన్‌స్టాపబుల్ అన్న ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ఇక పార్లమెంట్‌లో ఎలాగూ ఎన్డీయే పక్షాలకే బలం ఉండటంతో విభజన బిల్లు పాస్ అవడం ఈజీ కానుంది.అయితే అమరావతి బిల్లు పార్లమెంట్‌కు వచ్చినప్పుడు వైసీపీ సభ్యులు మద్దతిస్తారా లేదా అన్నది కూడా ప్రజల్లో చర్చ పెట్టాలని చూస్తోందట కూటమి. భవిష్యత్‌లో మళ్లీ రాజధాని మార్పుపై ఎలాంటి నిర్ణయాలు జరగకుండా ఉండాలనే ఉద్దేశంతోనే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్ట సవరణకు శ్రీకారం చుట్టింది.విభజన చట్టంలోని సవరణ ముసాయిదాకు కేంద్ర న్యాయశాఖ ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ముసాయిదాను ప్రధాని ఆధ్వర్యంలోని కేంద్ర క్యాబినెట్ ఆమోదించాల్సి ఉంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తర్వాత, పార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేస్తారు. పార్లమెంట్‌లో ఆమోదం పొందిన తర్వాత, రాష్ట్రపతి సంతకంతో అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటిస్తూ అధికారికంగా గెజిట్ రిలీజ్ కానుంది.అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే..ప్రజల్లో ఉన్న అయోమయానికి చెక్ పెట్టడంతో పాటు ఇన్వెస్టర్లలో నమ్మకం కలగనుంది. డిసెంబర్‌లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో అమరావతి బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఇదే జరిగితే అమరావతికి రాజముద్ర వేస్తూ..కొత్త ఏడాదిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

# ఏపీలో పెరగనున్న 50 నియోజకవర్గాలు

**నెల్లూరు :** ఏపీలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలు పెరగనున్నాయి. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఏపీ విభజన సమయంలోనే తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల సంఖ్య పెరుగుతుందని చెప్పుకొచ్చారు. అయితే విభజన జరిగి పదేళ్లు దాటుతున్న ఇంతవరకు నియోజకవర్గాల సంఖ్య పెరగలేదు. దీనికి కారణం జనగణన, కుల గణన జరగకపోవడమే. అయితే వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి జనగణన ప్రారంభం కానుంది. 2027 ఫిబ్రవరి వరకు కొనసాగనుంది. అటు తరువాత కుల గణన మొదలుకానుంది. రిజర్వేషన్ల అంశము ఒక కొలిక్కి రానుంది. అప్పుడే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తవుతుంది. 2029 నాటికి నియోజకవర్గాల పునర్విభజన పూర్తి చేసి ఎన్నికలకు వెళ్లాలన్నది కేంద్ర ప్రభుత్వ ప్రణాళికగా తెలుస్తోంది.ఏపీలో దాదాపు 50 అసెంబ్లీ నియోజకవర్గాలు పునర్విభజనలో పెరగనున్నాయి. ప్రతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు పెరిగే పరిస్థితి కనిపిస్తోంది. తద్వారా ఇప్పుడు ఉన్న 175 అసెంబ్లీ సీట్లకు గాను.. అదనంగా మరో 50 సీట్లు పెరుగుతాయి. 225 అసెంబ్లీ స్థానాలతో ఏపీ శాసనసభ కొలువుదీరనుంది. 294 అసెంబ్లీ స్థానాలతో పటిష్టమైన స్థితిలో ఉండేది ఉమ్మడి ఏపీ. 42 పార్లమెంట్ స్థానాలు ఉండేవి. తెలంగాణ విభజనతో ఆ రాష్ట్రానికి 117 అసెంబ్లీ సీట్లతో పాటు 17 పార్లమెంట్ స్థానాలు దక్కాయి. ఏపీకి మాత్రం 175 అసెంబ్లీ సీట్లతో పాటు 25 పార్లమెంట్ స్థానాలు మిగిలాయి. పునర్విభజనతో ఏపీతోపాటు తెలంగాణలో సైతం సీట్లు పెరుగుతాయి. చివరిసారిగా 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పుడు కేంద్రంలో యూపీఏ అధికారంలో ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టింది. ఆ సమయంలో పునర్విభజన జరగడంతో అధికార కాంగ్రెస్ పార్టీకి లాభించింది. అప్పట్లో టిడిపికి బలమైన నియోజకవర్గాలను అడ్డగోలుగా చీల్చారు. రిజర్వేషన్లను సైతం మార్చేశారు. అయితే పునర్విభజన ఎప్పుడు జరిగినా అధికార పార్టీకి ప్రయోజనమే. పైగా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. ఆపై బిజెపి సైతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉంది. పైగా మూడు పార్టీలు 2029 ఎన్నికల్లో కలిసి వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నాయి. దీంతో సహజంగానే సీట్ల సంఖ్య పెరిగితే కూటమిలో అభ్యర్థులకు సర్దుబాటు చేయడానికి వీలుంటుంది. అయితే అధికార పార్టీలో సర్దుబాటు కాని వారు అసంతృప్తితో ఉంటారని.. వారంతా తమ వైపు వస్తారని అంచనా వేస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.

## లైబ్రరీ నిండుగా పుస్తకాలు, 25 కంప్యూటర్లు అందిస్తా

-మొదటిపేజీ తరువాయి

విషయాలను కూడా రాజకీయం చేసేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారని, ఇటీవల పిఠాపురంలో జరిగిన చిన్న సంఘటనకు రాజకీయ రంగు పులిమి చిన్నారులను దానిలోకి లాగే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇలాంటి వారి పట్ల పెద్దలు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వేలాది ఎకరాలను కొల్లగొట్టే ఘనులు ఉన్న సమాజంలో పిల్లలకు ఆడుకోవడానికి పాఠశాలల్లో ఆటస్థలాలు లేకపోవడం విచారకరమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో భాగంగా చిలకలూరిపేట శారదా జడ్పీ హైస్కూలులో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "నేటి రోజుల్లో విభిన్న సజన అనేది ప్రతి విద్యార్థికి అవసరం. గురువులు కూడా కేవలం విద్యార్థులను జీతగాళ్లుగా తయారు చేసే పద్ధతికి స్వస్తి చెప్పి, దేశానికి పనికొచ్చేలా తీర్చిదిద్దాలి. పిల్లల్లోని సజనను గుర్తించి వారిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలి. కేరళ తరహాలో విద్యార్థి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య నిరంతరం సమన్వయం చేసుకునేలా ముందుకు సాగాలి. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు మీద అందరికీ అవగాహన ఏర్పడుతుంది. విద్యార్థి బలాలు, బలహీనతలు తెలుస్తాయి. వాటిని ఎలా ఉపయోగించుకోవాలి.. ఎలా అధిగమించాలో ఇటు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలుస్తుంది. దీనివల్ల మంచి ఫలితాలు వస్తాయి. గురువును దైవంగా భావించే సంస్కృతి మనది. గురువులు కేవలం పాఠాలే కాదు జీవితాలు చెబుతారు. వారి మార్గదర్శకంలో మనం ఎంతో ఎదుగుతాం. నాకు చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన దేశభక్తి పాఠాలు, గొప్ప నాయకుల చరిత్రలు నన్ను ఎంతో ఆలోచింపజేశాయి. ఈనాడు మీ ముందు ఇలా ఉన్నానంటే గురువులు చెప్పిన పాఠాలే ప్రధాన కారణం. ఇప్పుడు కూడా శారద పాఠశాలకు సందర్శించినపుడు గ్రంథాలయంలో తగినన్ని పుస్తకాలు లేవని అర్థమైంది. పాఠశాలకు విభిన్నమైన పుస్తకాలతోపాటు వాటిని భద్రపరుచుకునేందుకు బీరువాలను అందజేస్తాను. ఇక్కడ లైబ్రరీ నిండుగా తెలుగు, ఇంగ్లీష్, హిందీ పుస్తకాలు ఇస్తాను. అలాగే 25 కంప్యూటర్లను పాఠశాలకు ఇస్తాను. ఆట స్థలం కోసం అధికారులు స్థలం కోసం ప్రణాళిక సిద్ధం చేయాలి. ఉపాధ్యాయులకు కూడా నా విన్నపం... దేశ భవిష్యత్తును దష్టిలో పెట్టుకొని విద్యార్థులను తీర్చిదిద్దాలి. రేపటి సమాజం కోసం వారిని తయారు చేయాలి. ఈ సమావేశంలో చిలకలూరుపేట శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు, గుంటూరు జడ్పీ చైర్ పర్సన్ కత్తెర క్రిస్టినా, ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా శాఖ డైరెక్టర్ పి. రంజిత్ బాషా, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణతేజ, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రత్నజ్యోతి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షురాలు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కష్టంగా కాదు.. ఇష్టంగా చదవండి

-మొదటిపేజీ తరువాయి

కలిసి కూర్చుని చూశారు. ఈ సందర్భంగా భామిని ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ...'రాబోయే కాలంలో విద్యా వ్యవస్థలో ఎవ్వరూ ఊహించని ఫలితాలు వస్తాయి... దీనికి అందరూ సహకరించాలి. మూడేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ చేసేలా ఆంధ్రా స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తెస్తానని మంత్రి లోకేష్ చెప్పారు. పిల్లలను సానబెడితే అద్భుతాలు సాధిస్తారు. విద్యలో పిల్లల బలాబలాలు తెలుసుకునేందుకు... దానికి అనుగుణంగా విశ్లేషించుకుని స్కై, మౌంటెన్, స్టీమ్ అనే మూడు రకాలుగా వర్గీకరించారు. క్లిక్కర్ అనే విధానం పిల్లలను మరింత ఆసక్తిగా చదువుకునేలా చేస్తోంది. నేను అనుకున్నదానికంటే విద్యా విధానం మెరుగ్గా ఉంది.

'ఒకప్పుడు పిల్లలు భారం అనుకునేవారు... కానీ ఇప్పుడు పిల్లలే ఆస్తి, పిల్లలే శ్రీరామ రక్ష, పిల్లలే భవిష్యత్. మధ్యాహ్న భోజనం నుంచి స్టూడెంట్ కిట్స్ వరకు నాణ్యత పెంచాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా, నాణ్యతతో అందిస్తున్నాం. స్టూడెంట్ కిట్లపై పార్టీ రంగులు, చిహ్నాలు, ఫొటోలు లేకుండా అందిస్తున్నాం. విలువలతో కూడిన సమాజాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నాం. దానికి సహకరించాలని చాగంటి కోటేశ్వరరావును కోరాం చాగంటి ప్రవచనాల ద్వారా విలువలను విద్యార్థులు చక్కగా అర్థం చేసుకుంటున్నారు. గతంలో టీచర్లకు చాలా యాప్ లు ఉండేవి. ఇప్పుడు అలాంటి ఇబ్బందులను తొలగించాం. శనివారం నో బ్యాగ్ డే... ఆడుతూ పాడుతూ విద్యార్థులకు నచ్చిన పని చేస్తున్నారు. 24 గంటలు రుద్దితే చదువు అబ్బదు.. ఇష్టంతో తక్కువ సమయం చదివినా రాణిస్తారు. చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాం. 'ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఒక టీచరుకు 18 మంది పిల్లలు మాత్రమే ఉన్నారు. కానీ ప్రైవేట్ స్కూళ్లలో ఒక టీచరుకు 25 మంది పిల్లలు ఉన్నారు. అంటే ప్రభుత్వ స్కూళ్లే బెటర్ అని అర్థమవుతుంది. స్కూళ్లకు ఇంత మంది టీచర్లను రిక్రూట్ చేశాం. సభ అనంతరం విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్, ఎమ్మెల్యే నిమ్మక జయకష్ణ సహా విద్యా శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

## మరోసారి విదేశీ పర్యటనకు మంత్రి నారా లోకేశ్...

-మొదటిపేజీ తరువాయి

పాల్గొంటారు. అనంతరం 8, 9 తేదీల్లో శాన్ ఫ్రాన్సిస్కో వేదికగా పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతారు. 10వ తేదీన కెనడాలోని టొరంటోలో పర్యటించి అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి లోకేశ్ అమెరికాలో పర్యటించడం ఇది రెండోసారి. గత 18 నెలల కాలంలో పెట్టుబడుల సాధన కోసం లోకేశ్ అమెరికా, దావోస్, సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో విస్తృతంగా పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకున్న బ్రాండ్ ఇమేజ్, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అనుకూల వాతావరణాన్ని వివరించడంలో ఈ పర్యటనలు విజయం సాధించాయి. ఇటీవల విశాఖలో జరిగిన భాగస్వామ్య సదస్సు (పార్టనర్‌షిప్ సమ్మిట్)కు భారీగా పెట్టుబడులు తరలిరావడంలో ఈ పర్యటనలు కీలక పాత్ర పోషించాయని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో లోకేశ్ అమెరికాలో పర్యటించడం ద్వారా గూగుల్ ను రాష్ట్రానికి రప్పించగలిగారు. ఈసారి కూడా లోకేశ్ భారీ పెట్టుబడులు సాధించుకువస్తారని కూటమి ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.

## సీతారాం... రాం...రాం...

**శ్రీకాకుళం :** ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రస్తుతం సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయినట్లుంది. అప్పడప్పుడు కనిపిస్తున్నారు. కనీసం తన నియోజకవర్గమైన ఆముదాల వలసలో జరుగుతున్న పరిణామాలపై కూడా తమ్మినేని సీతారాం స్పందించకపోతుండటంపై వైసీపీ హైకమాండ్ అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. సీనియర్ నేతగా ఆయన రాష్ట్ర వ్యాప్త సమస్యలపై ఉద్యమించాల్సిన తరుణంలో కనీసం ఆముదాల వలస పరిణామాలపై కూడా స్పందించకపోవడం పై వైసీపీ నాయకత్వం సీరియస్ గా ఉంది. గతంలో ఐదేళ్ల పాటు స్పీకర్ గా ఉన్న తమ్మినేని సీతారం మొన్నటి ఎన్నికలలో ఓటమి పాలయిన ఉత్తరాంధ్రలో కీలకనేత తమ్మినేని సీతారాం సైలెంట్ గా మారడం సహించలేకపోతున్నారు.తమ్మినేని సీతారాం గత కొద్ది రోజుల నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. తమ్మినేని సీతారాం రాజకీయ ప్రస్థానం తెలుగుదేశం పార్టీ నుంచి ప్రారంభమయింది. తర్వాత ఆయన 2008లో ప్రజారాజ్యం పార్టీలో చేరారు. 2009 ఎన్నికలలో పోటీ చేసి ఓటమి పాలయిన అనంతరం తిరిగి ఆయన తెలుగుదేశం పార్టీలో చేరారు.అయితే వైసీపీ ఆవిర్భావం తర్వాత తమ్మినేని సీతారాం వైసీపీలో చేరారు. 2014లో ఆముదాల వలస నుంచి పోటీ చేసినా ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికలలో గెలిచి వైసీపీ అధికారంలోకి రావడంతో స్పీకర్ గా పనిచేశారు. ఐదేళ్ల పాటు ఆయన ఏపీకి స్పీకర్ గా బాధ్యతలను నిర్వర్తించారు.రాజకీయాల్లో ఓటములు సహజం. ఓడిపోయినంత మాత్రాన పార్టీని వదిలేసుకుంటే ఎలా? అన్న ప్రశ్న క్యాడర్ నుంచి వస్తుంది.తమ్మినేని సీతారాంను ఆముదాలవలస ఇన్ ఛార్జి పదవి నుంచి తప్పించి శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ ఇన్ ఛార్జిగా జగన్ నియమించారు. 1999 నుంచి టీడీపీ నుంచి ఆముదాలవలస లో గెలిచిన తమ్మినేని సీతారాంకు తర్వాత ఎమ్మెల్యే కావాడానికి పదేళ్ల సమయం పట్టింది. వైసీపీ నుంచి మూడు సార్లు టిక్కెట్ పొంది ఒక్కసారి మాత్రమే గెలిచారు. తమ్మినేని సీతారాం తన సమీప బంధువు టీడీపీ ఎమ్మెల్యే కూనరవికుమార్ పై కనీసం విమర్శలు చేయడానికి కూడా ఎందుకు వెనకడుగు వేస్తున్నారన్న అనుమానాలు అందరిలోనూ కలుగుతున్నాయి. అలాగని వైసీపీని వీడి వేరే పార్టీలో చేరే అవకాశం కూడా లేదు. ఎందుకంటే తమ్మినేని సీతారాంకు ఏ పార్టీ గేట్లు ఓపెన్ కావు. ఆ విషయం తెలిసి కూడా ఎన్నికలకు ముందు బయటకు వచ్చి

# మంత్రి లోకేష్ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారు.





జిన్నూరు హైస్కూల్ మెగా పేరెంట్స్ డే లో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు.ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టిరామం డిసెంబర్5 :** నేడు సమాజంలో విద్య యొక్క ప్రాధాన్యత, ప్రాముఖ్యత అందరికీ తెలిసిందేనని ప్రస్తుత విద్యారంగంలో మంత్రి నారా లోకేష్ విప్లవాత్మక మార్పులు తెస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పోడూరు మం డలం జిన్నూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద శు క్రవారం జరిగిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పేరెంట్స్ డే లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ని మ్మల రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చం ద్రబాబు నాయుడు నుండి మంత్రి లోకేష్ వరకు విద్యారంగం అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. గతంలో ఇంజనీరింగ్ విద్యకు ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు వెళ్ళవలసి వచ్చేదని ఉమ్మడి రాష్ట్రంలో 300 ఇంజనీరింగ్ కాలేజీ లను ఏర్పాటు చెయ్యించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యకు ఇచ్చిన ప్రాముఖ్యత తెలుస్తున్నదన్నారు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ కావాలంటే చెన్నై బెంగళూరు వెళ్ళవలసి వచ్చేదని ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదులో హైటెక్ సిటీని నిర్మించి సాఫ్ట్ వేర్ రంగాన్ని అభివృద్ధి చేసింది చంద్రబాబే నని అన్నారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ఒక టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన 6350 పోస్టులను డీఎస్సీలో భర్తీ చేయడం జరిగిందన్నారు. లోకేష్ మధ్యాహ్నం భోజనం నాణ్యత ఉండాలని సన్నబియ్యం అందిస్తున్నారన్నారు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తు న్నారన్నారు.ఒక క్లాసుకు ఒకే టీచర్ ఉండాలని లోకేష్ రూపకల్పన చేశారు. విద్యార్థులకు విద్యను అందిస్తున్న ఉపా ధ్యాయులు తోపాటు తల్లిదండ్రులు తమ పిల్లలను గమనించా లన్నారు.విద్యా వ్యవస్థ లోపాలు లేకుండా జరగాలని ఈ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాలకొల్లులో ధర్మరావు ఫౌండేషన్ తరపున డీఎస్సీ కోచింగ్ సెంటర్ పెట్టి ఐదు నెలలు నిపుణులైన ఉపాధ్యాయులతో కోటి 50 లక్షలు వ్యయం తో ఐదు నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. ఈ శిక్షణ తీర్చుకున్న వారిలో 50 మంది వరకు టీచర్ ఉద్యోగాలు పొందారన్నారు. కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దేవళ్ళ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులందరూ విద్యపై ఏకాగ్రత నిలిపి చక్కగా చదువుకుని అందరూ ఉన్నత స్థానాలకు వెళ్లాలని అన్నారు ఎంతో పేరు పొందిన జిన్నూరు హై స్కూల్ ను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అన్నారు ప్రధానోపాధ్యాయురాలు శివజ్యోతి మాట్లాడుతూ పాఠశాలలో ఉత్తీర్ణతలోను వివిధ పోటీలలో తమ విద్యార్థులు ఎంతో ప్రతిభ చూపిస్తున్నారని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఈ సమావేశంలో మంత్రి నిమ్మల అందచేశారు. అనంతరం మంత్రి నిమ్మల విద్యార్థుల తో కలిసి ముచ్చటిస్తూ మధ్యాహ్న భోజనం చేశారు. పాలకొ ల్లు ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి మాజీ సర్పంచ్ పాలవలస తులసి రావు ఎస్ఎంసి చైర్మన్ ఎన్ సత్యనారాయణ ఎంపిటిసి బిహెచ్ సరస్వతి కే పద్మావతి బిజెపి నాయకులు ఉన్నమట్ల కబర్ధి నీటి వాటర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ వైస్ చైర్మన్ దేవళ్ల శ్రీరామ కోటి నీటి సంఘం అధ్యక్షులు కుక్కల సత్యనారాయణ బిజెపి అధ్యక్షు డు వల్లూరి ప్రసాద్ ఎంపీడీవో బి మంగాకుమారి మండల ప్రత్యేక అధికారి శివరామకృష్ణ ఎంఈఓలు పి విజయకు మార్ జీవి సూర్యనారాయణ స్థానిక టిడిపి జనసేన బిజెపి నాయకులు, ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ-పాఠశాలల సంస్కరణలు కీలకం

తల్లిదండ్రులు-టీచర్ల సమన్వయం తోనే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుంది..తహసీల్దార్ భారతి

**ప్యాపిలి డిసెంబర్ 05 ప్రజా జ్యోతి:** ప్యాపిలి పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల ఆత్మీ య సమావేశం ఎంతో సాన్నిహిత్యంగా, ప్రయోజనక రంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ భారతి, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డి,హాజరై, విద్యార్థుల భవిష్యత్తు దిశగా కీలక సూచనలు చేశారు.ఒక విద్యార్థి పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలంటే వారి అకడమిక్ ఫౌండేషన్ తొమ్మిదో తరగతి నుంచే బలంగా ఉండాలని చెప్పారు. టెన్త్ క్లాస్ ప్రాముఖ్యత ఎంత ఉన్నా, దాని పునాది 9వ తరగతిలో వేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు మాత్రమే కాకుండా తల్లిదం డ్రులు కూడా నిరంతరం దృష్టి పెట్టాలని, పిల్లల చదు వు ప్రగతిని ప్రతి నెలా సమీక్షించడం ద్వారా వారి లోపాల ను తొందరగా గుర్తించి సరిదిద్దవచ్చని సూచించారు.తల్లిదండ్రులు పాఠశాలకు తరచూ వచ్చి టీచర్లతో మాట్లాడడం వల్ల పిల్లల చదువు, ప్రవర్తన, ఆత్మస్థైర్యంపై స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. పాఠశాలలో ఎక్కువ సమయం గడిపే విద్యార్థుల ప్రతిభ, ఆసక్తులు, ధోరణులపై ఉపాధ్యా యులకు మంచి అవగాహన ఉంటుందని, ఆ సమాచారాన్ని తల్లిదండ్రులతో పంచుకోవడం వారి అభివృద్ధికి అత్యంత అవ సరమని తెలిపారు.పదవ తరగ తిలో మెరుగైన ఫలితాలు రావా లంటే తొమ్మిదో తరగతి నుంచే ప్రత్యేక శిక్షణా కార్యక్ర మాలు, ప్రతివారం ప్రగతి పరి శీలన, రెగ్యులర్ టెస్ట్‌లు, రీమిడి యల్ క్లాసులు నిర్వ హి ంచాలని సూచించారు. పిల్లలపై ఒత్తిడి పెంచకుండా, వారిలో నమ్మ కం పెంచే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలని ఆయన అభిప్రాయప డ్డారు.తల్లిదండ్రులను మరియు విద్యార్థిని విద్యార్థుల విద్యాభి వృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న టువం టి పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రభుత్వం విద్యా ర్థుల కు అందిస్తున్నటువంటి పథకాల గురించి విద్యా సంస్థల అభివృద్ధి గురించి పలు అంశాలపై నేరుగా తల్లిదం డ్రులు మరియు అధ్యాపకుల తో నేరుగా చర్చించి విద్యార్థుల విద్యాభి వృద్ధి పై ముఖ్య సూచనలను తెలియపరి చారు కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, డిప్యూటీ ఎంపీడీవో ప్రభా కర్,హెడ్ మాస్టర్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, మైనారిటీ నాయ కులు ఖాజా పీరా,ప్యాపిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు కొంగనప ల్లె మధు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రిన్సిపాల్ మధు, సింగిల్ విండో ఉపాధ్యక్షులు నడిగడ్డ నాగేంద్ర , జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్ల అనుదీప్,టిడిపి మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అక్బర్ వలి టీడీపీ నాయకులు, విద్యార్థుల తల్లిదం డ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0 లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..





ఉదయగిరి మెట్ట ప్రాంతమును మెరుగైన అభివృద్ధి ప్రాంతముగా తీర్చిదిద్దుతా - ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

**ఉదయగిరి డిసెంబర్ 5(ప్రజా జ్యోతి న్యూస్) :** ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ (PTM 3.0) కార్యక్రమం ఎంతో ఉత్సాహ కరంగా, విజ్ఞానపూర్వకంగా జరిగింది. ఈ సమావేశానికి ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు వారి సతీమణి శ్రీమతి కాకర్ల ప్రవీణ గారు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని శోభాయమానంగా మార్చారు.ఈ సంద ర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారు విద్య యొక్క ప్రాధాన్యతను ప్రత్యేకంగా ఉదహరిస్తూ “విద్యార్థులకు విద్య అనేది జీవితాన్ని మార్చగలిగే విలువైన ఆస్తి” అని పేర్కొన్నారు. అందరూ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదువుకోవాలని, తాను కూడా విద్యనే నమ్ముకొని ఈ స్థాయికి ఎదగగలిగానని గుర్తుచేశారు. విద్య ద్వారా వ్యక్తి మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, ప్రాంతం మొత్తం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నా





రు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలను వివరించిన ఎమ్మెల్యే గారు గౌరవ ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు విద్యారంగాన్ని రాజకీయ ప్రభావాలకు దూరంగా ఉంచి, పూర్తిగా పారదర్శకంగా నాణ్యతపై దృష్టిపెట్టి అనేక పునరావిష్కరణలను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ప్రభుత్వం అత్యుత్తమ వనరులను అందుబాటులోకి తెచ్చి, నాణ్యమైన యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, షూ, బెల్ట్ మొదలైనవి కలిపిన పూర్తి విద్యా కిట్ అందించడం ద్వారా విద్యను మరింత సులభతరం చేసిందని చెప్పారు.అలాగే కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు తీసుకొచ్చిన “తల్లికి వందనం” పథకం ఒక గొప్ప నిర్ణయమని, ఈ పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది విద్యార్థుల ఉన్నా ప్రతి విద్యార్థికి 15,000 రూపాయల చొప్పున నేరుగా తల్లి ఖాతాలో జమ అవుతున్నట్లు వివరించారు. ఈ ఆర్థిక సహాయం విద్యార్థుల చదువుకు ఎంతో తోడ్పడుతోందని, పిల్లలను పాఠశాలకు పంపే ప్రతి తల్లి ధైర్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు, అభిమానులు, ప్రజలు, తల్లిదండ్రులు, విద్యా ర్థులు అనేకమంది పాల్గొన్నారు.

# విద్యార్థులు మరియు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి హాజరైన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్



**దేవనకొండ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి) :** దేవనకొండ మండల పరిధిలోని జిల్లేడుబుడకల మరియు కప్పట్రాళ్ళ గ్రామల ఎంపీపీమరియు జడ్పీహై స్కూల్ ల యందు నిర్వహించిన విద్యార్థుల తల్లితండ్రుల ఆత్మీయ సమావేశం విచ్చేసి పిల్లల భవిష్యతు విద్య తోనే సాధ్యమౌతుంది అని పిల్లలను వలస తీసుకెళ్లకుండ పిల్లల విద్యాభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులను కోరిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ ఈ కార్యమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జమ్మలబండ పాఠశాలలో ఆత్మీయ సమావేశం మూడో విడత ఘనంగా



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్5 :** గుడిబండ: మండలంలోని జమ్మలబండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఆత్మీయ సమావేశం మూడో విడత ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల విద్యా అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి ముందడుగు వేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, “పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల భాగస్వామ్యం అత్యంత అవసరం. బడి మైత్రి ద్వారా విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచవచ్చు” అని పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణ సంఘం అధ్యక్షులు గోవిందరాజులు మాట్లాడుతూ, “పాఠశాల అభివృద్ధికి అందరి సహకారం అవసరం. ఈ సమావేశాలు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలో కీలకంగా నిలుస్తున్నాయి” అని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లీశ్వరి, సురేష్, కవిత, కష్ట, చైతన్య తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో వ్యక్తిగతంగా చర్చలు జరిపి, వారి అభిప్రాయాలను స్వీకరించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన అంశాలపై సమాలోచనలు జరిగాయి.“పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడి మైత్రి ఒక అడుగు” అనే నినాదంతో సాగిన ఈ సమావేశం, తల్లిదండ్రులలో విశ్వాసాన్ని, ఉపాధ్యాయులలో బాధ్యతను, విద్యార్థులలో ప్రేరణను కలిగించింది.

# సాలూరు సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మెగా PTM 3.0 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారు.



**పజాజ్యోతిన్యూస్,:** విద్యార్థులు ఏ పని చేసినా తప్పనిసరిగా తమ తల్లి-తండ్రులకు చెప్పి చే యాలన్నారుపిల్లల ఆరోగ్యం , చదువు పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి విద్యార్థులకు నోట్‌బుక్స్, టెక్స్ట్‌బుక్స్, స్టడీ మెటీరియల్, వొకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ మాన్యువల్స్ పంపిణీ.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు రుచికరమైన పోషకాహారం తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల బ్యాంక్ ఖాతాల్లో ?15,000 నేరుగా జమపిల్లల మొబైల్ ఫోన్లు వాడకంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి ప్రతి తల్లిదండ్రులు నెలకు ఒకసారి కాలేజీకి వచ్చి తన పిల్లల విద్యా ప్రగతిని తెలుసుకోవాలని సూచన.“చేయి చేయి కలుపుదాం పిల్లల బంగారు భవిష్యత్తు కు బాటలు వేద్దాం-భావి భారతాన్ని నిర్మిద్దాం” అని మంత్రి సంధ్యారాణి పిలుపునిచ్చారు.

## మెగా పేరెంట్స్- టీచర్స్ మీటింగ్ లో ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



**డోన్ ప్రజాజ్యోతి :** పట్టణంలో బాలికల హైస్కూల్ నందు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ 3.0 సమావేశానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్కూల్ కి టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరడంతో టాయిలెట్స్ ఏర్పాటుకు చేసేందుకు పరిష్కార దిశగా తీసుకెళ్తామని అన్నారు. అదేవిధంగా రానున్న 10వ తరగతి పరిక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు స్కూల్ మొదటి బహుమతి రూ.25,000/-, రెండవ బహుమతి రూ.15,000/-, మూడవ బహుమతి రూ.10,000/- అందజేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు.

## మెగా పేటీఎం 3.0 ఘనంగా నిర్వహణ

### ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు: "పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు నేను భరిస్తాను"



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 5:** గుడిబండ:ఎమ్మెజెపిపి డబ్ల్యూఆర్ హైస్కూల్, గుడిబండలో ప్రిన్సిపాల్ మంజుల ఆధ్వర్యంలో మెగా పేటీఎం 3.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు ఎం.ఎస్. రాజు హాజరై, విద్యార్థులకు ప్రేరణాత్మకంగా సందేశం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజును నేను వ్యక్తిగతంగా భరిస్తాను. విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకూ మంచి పేరు తీసుకురావాలి" అని సూచించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమాల తిప్పే స్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మడకశిర తహసీల్దార్, ఎస్ఎంసి చైర్మన్ జగదీష్, సభ్యులు జయరామప్ప, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి నేతృత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది

## మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ ఆసం



**డిసెంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక రాజబాటవీధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్3.0 కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినిలను ఉద్దేశించి పలు సూచనలను ఇచ్చిన మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి. ఈపాఠశాల వంద సంవత్సరాల క్రితం నుండి నడపబడుతున్నదాని ఎంతో మంది ఇక్కడ విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకున్నారని ప్రసంగించిన అనంతరం గత నెలలో రాష్ట్ర ప్రాబభుత్వం ఆధ్వర్యంలో జరిగిన క్రీడా ఫోటిలలో పలమనేరు అహోబిలం ప్రాంతాలలో పాల్గొని క్రీడాలలో విజయం సాధించిన పలువురు విద్యార్థినీలను అభినందించి ప్రభుత్వం నుండి పంపిన బంగారు,వెండి పథకాలను అందజేయడం జరిగినది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ గారు,పాఠశాల ఎస్.ఎం.సి ఛైర్మన్ సమీరా పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ కీలకమైనది - మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



**డిసెంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చుల పుల్లయ్య తెలిపారు. మండలంలోని గోపవరం పంచాయతీ లోని విరాట్ నగర్ గోపవరం స్కూల్ నందు మెగా పేటీఎం సదస్సులో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి పడి ఉన్నత స్థాయికి చేరుకుని, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తరచూ పాఠశాలకు వచ్చి విద్యార్థుల గురించి ఉపాద్యాయులనడిగి వివరాలు తెలుసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ డైరెక్టర్ వడ్ల శ్రీనివాసాచారి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్, ఎంఈఓ సావిత్రమ్మ, కమిటీ ఎక్స్ అఫీషియల్ మెంబర్స్ కుళాయి రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పామిడి మండలంలో ఆర్ఎంపీల గుర్తింపుకై 8 తేదీన రిలే నిరాహార దీక్ష...

**జైభీమ్ రావ్ భారత్ పార్టీ. జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ ఆదేశాల మేరకు**


**లిపామిడి మండలంలో రిలే నిరాహార దీక్ష - కరపత్రాలను విడుదల చేసిన జిల్లా కో కన్వీనర్ నారాయణ.**



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..:** గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ వైద్యులకు తక్షణమే ప్రభుత్వ గుర్తింపునిస్తూ ప్రత్యేక జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, జై భీమ్ రావు భారత్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 8 వ తారీఖు సోమవారం నాడు పామిడి మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ శుక్రవారం ప్రకటిం చారు. పామిడి మండలం లో దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని అధికారికంగా విడుదల చేసిన సందర్భంగా జిల్లా కో కన్వీనర్ నారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు దూరంగా ఉన్న వారికి ప్రాథమిక వైద్య సాయం అందిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. వారి సేవలను గుర్తించి, వారికి తగిన గౌరవం, వృత్తి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. "ఆర్ఎంపీలకు న్యాయం జరిగే లా, వారి వృత్తిని కొనసాగిం చేందుకు వీలుగా ప్రభుత్వం వెంటనే ప్రత్యేక జీవోను విడుదల చేయాలి. ప్రభుత్వం సానుకూలంగా స్పందించే వరకు మా రిలే నిరాహార దీక్ష నిరవధికంగా కొనసాగుతుం దన్నారు." ఈ రిలే నిరాహార దీక్ష కార్యక్రమం సోమవారం (డిసెంబర్ 8) నాడు ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికై ఈ పోరాటం చేపట్టినట్లు, ప్రభుత్వ స్పందనపై ఆధారపడి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని జైభీమ్ రావు భారత్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే

**ఎం.హెచ్. లక్ష్మీనారాయణ రెడ్డి**



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** పామిడి పట్టణంలోని టీసీ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల చదువు, ప్రగతి, భవిష్యత్తు దిశగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మధ్య అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీసీ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఎం. హెచ్. లక్ష్మి నారాయణ రెడ్డి మాట్లాడుతూ "విద్యార్థులు రేపటి భవిష్యత్తు. పాఠశాలలో ఉపాధ్యాయులు ఏమి బోధిస్తున్నారు? పిల్లలు ఏమి నేర్చుకుంటున్నారు? అనే విషయాలను తల్లిదండ్రులు తప్పని సరిగా తెలుసుకోవాలి" అని సూచించారు.పిల్లల చదువు పట్ల ఏవైనా అసంతృప్తి లేదా ఆందోళన ఉంటే వెంటనే ఉపాధ్యాయులను సంప్రదించి వాటిని తెలియజేయాలని ఆయన తల్లిదండ్రులను కోరారు. ఇలాంటి సమయాల్లో ఉపాధ్యాయులతో సమన్వయం చేస్తే పిల్లల భవిష్యత్తు మరింత మెరుగ్గా తీర్చిదిద్దవచ్చని తెలిపారు.అదే విధంగా, ఇటీవల పెద్దఎత్తున పూర్వ విద్యార్థుల కలయికలు, రీయూనియన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం మంచిదేనని కానీ "పాఠశాల అభివృద్ధికి, ప్రస్తుత విద్యార్థులకు ఉపయోగపడేలా పూర్వ విద్యార్థులు ఏదైనా సౌకర్యాలను, రూములు, ల్యాబ్స్ లేదా విద్యాపరమైన వనరులను ఏర్పాటు చేస్తే నిజమైన ప్రయోజనం ఉంటుం ది" అన్నారు. "మన తరాని కి ఏం లభించింది? రాబోయే తరానికి మనం ఏమి ఇస్తు న్నాం?" అనే ఆలోచనతో ముందుకు వస్తే పాఠశాల అభివృద్ధి బాటలో మరింత ముందుకు సాగుతుందని ఆయన పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు సక్రమంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. విద్యార్థుల విద్యలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో తెలియజేసిన ఈ సమావేశం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ప్రపంచాన్ని శాసించే ఆయుధం చదువు ఒక్కటే: జయన్న

### ఉరవకొండ గురుకుల పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



**గుంతకల్లు డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** ఉరవకొండ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ జ్ఞాన ప్రసూన సభా అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులు గా ఉరవకొండ ఎంపీడీవో రవి కుమార్ మరియు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న హాజరయ్యారు. విద్యార్థులు బావి భారత పౌరులు బాగా చదువుకుని ఉన్నత స్థాయి కి చేరుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని ఎంపీడీవో తెలిపారు. అనంతరం జయన్న మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా అమూల్యమైన దశ, చిన్నప్పటి నుంచి నీతి నిజా యితీ తో చదువుకుని ఒక లక్ష్యం ఏర్పరుచుకుని ఆ లక్ష్యం వైపు అడుగులు వేయాలని కోరారు.తల్లి దండ్రులు కూడా విద్యార్థుల ప్రవర్తన ను పరిశీలిస్తూ మంచి మార్గంలో పయనించే విధంగా ఇంటి నుంచి అలవాటు చేయా లి, అదే విధంగా విద్యార్థులు కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరి జ్ఞానాన్ని అలవరుచుకుని నూత న నైపుణ్యాలను పెంపొం దిం చుకోవడానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. అనంతరం ప్రిన్సిపాల్ జ్ఞాన ప్రసూన విద్యార్థుల మార్కులు ప్రోగ్రెస్ రిపోర్ట్ లను పేరెంట్స్ కి వివరించారు.నైపుణ్యం కనబరిచిన విద్యార్థులకు అతిథులు చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమం లో స్కూల్ కమిటీ ఛైర్మన్ మరియు వైస్ చైర్మన్ హరీష్ కుమార్, చంద్రశేఖర్, మరియు అధ్యాపకులు, విద్యార్థులు, వాళ్ళ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కూడేరు మండలం కొర్రకోడు లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్,వైసీపీ నాయకులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు :** YSRCP రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,ఉరవకొండ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర PAC మెంబర్ శ్రీ వై విశ్వేశ్వర్ రెడ్డి సూచనల మేరకు కూడేరు మండలం కొర్రకోడు గ్రామం నందు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డే గంగాధర్, సర్పంచ్ చంద్రశేఖర్,వెంకట్రామ్ రెడ్డి, గొల్ల ధనంజి, ఈడిగ ప్రభాకర్, నాగార్జున, ప్రశాంత్, శేఖర్, తోక ధనంజి, చిన్న మారెన్న, వైయస్సార్ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న మురళీరాజు



**కాకినాడ జిల్లా డిసెంబర్ 5:(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ఆరుగుళ్ళ అప్పన్నబాబు కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని అప్పన్న బాబు ని పలకరించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ఆ నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈకార్యక్రమంలో ఎంపీటీసీ నానిపల్లి చంటి ,బొల్లు నాగేశ్వరరావు ,పోక నాటి వెంకటేశ్వరరావు ,కాపారపు బుజ్జి ,జద్ద శ్రీను ,వంద్రపు నాగరాజు ,కాపారపు చిన్నబాబు ,కాపారపు రాజు,దూలపల్లి బాజ్జి , వారి కుటుంబ సభ్యులు,వైఎస్ఆర్సిపి నాయకులు,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు చదువుతో పాటు విలువలు ముఖ్యం- ఎపిఆర్డిసి డైరెక్టర్ వెన్నా శివ

**విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలి**

**విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు తెచ్చిన మంత్రి నారా లోకేష్**

**కత్తిపూడి జడ్పీ హైస్కూల్ మెగా పేరెంట్స్ సమావేశంలో మాట్లాడిన వెన్నా శివ**

**కాకినాడ జిల్లా డిసెంబర్5 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** విద్యార్థులకు చదువుతోపాటు విలువలు ముఖ్యమని,వారి ప్రవర్తనపై ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ) పేర్కొన్నారు. శంఖవరం మండలం కత్తిపూడి జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం రామలింగేశ్వర రావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఉపాధ్యాయుల,తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు విలువలతో ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. నేటి ఆధునిక సమాజంలో కొంతమంది విద్యార్థులు సోషల్ మీడియా,చెడు సహవాసాలు ద్వారా పెడదారి పడుతున్నారని,విద్యార్థుల ప్రవర్తనపై స్కూల్లో ఉపాధ్యాయులు, ఇంట్లో తల్లిదండ్రులు నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఉపాధ్యాయులు, తల్లి దండ్రులతో సమావేశాలు (మెగా పిటిఎం) నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. చదువు ద్వారానే ఉన్నత స్థానాలకు ఎదగగలం అనే జీవిత సత్యాన్ని గుర్తించి విద్యార్థులు చక్కగా చదువుకోవా లన్నారు. తుని బ్లాక్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గాబు సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఇసరపు సురేష్,కత్తిపూడి సొసైటీ అధ్యక్షుడు గాబు కృష్ణమూర్తి మాట్లాడుతూ మెగా పేరెంట్స్ సమావేశాల ద్వారా ఉపాధ్యాయులు,విద్యార్థులు మధ్య సమన్వయం పెరిగి మంచి ఫలితాల సాధనకు దోహదపడతాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సూచనలు, సలహాలు తీసుకోవటం ద్వారా పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎస్వి రమణ,మాజీ ఎంపీటీసీ కంచిబోయిన శ్రీను,గ్రంధి చక్రి,కొయ్యా రమణ,కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం పలు పాఠశాలల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**డిసెంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం 3.0లో ఆయన స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్, ఎద్దుల వెంకట సుబ్బమ్మ బాలికల ఉన్నత పాఠశాలల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ముందుగా అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ లో మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకే తాను ముఖ్య అతిథిగా విచ్చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడివడికను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, టీచర్ల ద్వారా విద్యార్థి పురోగతిని తెలుసుకోవాలని వివరించారు. పిల్లలకు చదువే కాక క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని తెలిపారు. కాగా అనంతరం స్థానిక వైవిఎస్ మున్సిపల్ హైస్కూల్ లో మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా ఎదగాలంటే ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, భావి భారత పౌరులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయి లభిస్తుందని విద్యార్థులు గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు మంచి నిష్ణాతులని, వారి సలహాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ కి దూరంగా వుండాలని, గొప్ప స్థాయిలో వున్న వారిని ఆదర్శంగా తీసికొని విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వివరించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గౌరవించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల నిరంతరం శ్రద్ధ వహించాలని తెలిపారు. పిల్లలు ఉపాధ్యాయులను గౌరవించాలన్నారు. విద్యార్థుల గురించి తల్లిదండ్రులు తెలుసుకునే ఉద్దేశ్యం తో సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని వివరించారు. అనంతరం జిల్లా పరిషత్ సిఈఓ ప్రొద్దుటూరు స్పెషల్ ఆఫీసర్ ఓబులమ్మ మాట్లాడుతూ ప్రవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలలో మాదిరి ప్రభుత్వ పాఠశాలలో కూడా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోందని, పేరెంట్స్ టీచర్స్ తో వారి పిల్లల నడవడిక గురించి తెలుసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పిన విధంగా తల్లిదండ్రులు పిల్లలను సక్రమంగా పాఠశాలకు పంపి సూచనలు పాటిస్తే వారి భవిష్యత్తును తీర్చి దిద్దుతారని వివరించారు. చివరగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, డిడిఓ రామాంజనేయులు, డిప్యూటీ డిఈఓ మీనాక్షి, ఎంఈఓలు సావిత్రమ్మ , శోభారాణి, ఎంపిడిఓ సూర్యనారాయణ రెడ్డి, పాఠశాల చైర్మన్లు, రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులు కాశీప్రసాద్ రెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరోసుబ్బుజి :** పీఎం శ్రీ టి జి సి హెచ్ ఎస్ పామిడి పాఠశాలలో ఈరోజు స్కూల్ పేరెంట్స్ మీటింగ్స్ నిర్వహించడం జరిగినది మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణలో భాగంగా క్రీడా సామాగ్రిని పరిశీలిస్తున్న పాఠశాల కమిటీ సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో బాగా ద్వేతంగా కనుల పండగ నిర్వహించడం జరిగినది తోటి విద్యార్థి విద్యార్థులు ప్రోగ్రెస్ కార్డులో మీటింగ్లో ఇవ్వడం జరిగినది అందరూ పేరెంట్స్ తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా స్కూల్లో పిల్లలతోపాటు కనుల పండుగ నిర్వహించడం జరిగినది విద్యార్థి తల్లిదండ్రులు ఎంతో ఆనందంగా పేరెంట్స్ మీటింగ్లో పాల్గొనడం జరిగినది అలాగే మీటింగ్లో పేరెంట్స కుభోజనాల లో పాల్గొనడం జరిగినది

# తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కమలాపురం ఎమ్మెల్యే పుత్తా

**డిసెంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** పెండ్లిమర్రి మండలంలోని గంగన్నపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "మెగా పేరెంట్స్ మీటింగ్" కార్యక్రమంలో కమలాపురం శాసన సభ్యులు పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే "తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం" కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థుల తల్లిదండ్రులతో సౌహార్దపూర్వకంగా మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలసి వారి అవసరాలు, సమస్యలను తెలుసుకుని పాఠశాల సదుపాయాల ను సమగ్రంగా పరిశీలించారు. భోజన ఏర్పాట్లు, నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే ఉపాధ్యాయులతో కూడా సమావేశమై పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారులు, మండల టిడిపి నాయకులు మరియు కార్యకర్తలకు ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



## పార్టీలో చేరికలపై టిడిపి కార్యదర్శి నరేంద్ర వాక్యాలను తీవ్రంగాఖండించిన మండల టిడిపి అధ్యక్షుడు సోవేరి సుబ్బారావు .

**ఉపాధ్యక్షుడు మజ్జి భీమరాజు.**

**పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే వేటు తప్పదు.**



**అనంతగిరి మండలం. డిసెంబర్ 5 :** .ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్ అల్లూరి సీతారామరాజు జిల్లా .అనంతగిరి మండలం. కొత్తూరు గ్రామపంచాయతీ. శివలింగపురంగ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ నాయకుడు భీమవరపు గంగులు తన అనుచరులతో ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరిన విషయం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు. నాయకులకు అభిమానులకు. ప్రజలకు తెలిసిందే. ఏ పార్టీకి చెందిన వ్యక్తులైన తెలుగుదేశం పార్టీలో చేరి పార్టీ నియ నిబంధన ప్రకారం అంకితభావంతో పనిచేయాలని దృఢ సంకల్పముతో తెలుగుదేశం పార్టీలో చేరి పనిచేస్తా రోఅటువంటి వారిని పార్టీలో చేర్చుకొని పార్టీ అభివృద్ధికి దోహదపడేలా ఉపయోగించుకోవాలని రాష్ట్ర పార్టీ అధిష్టానం కోరి ఉన్న నేపథ్యంలో పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్. ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ దోన్నుదొర. పరిశీలకులు శివరామకృష్ణ ఆదేశాలు సమక్షంలో వైయస్సార్ పార్టీ నాయకుడు గంగులు .అనుచరులను పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని అధ్యక్షుడు సుబ్బారావు .ఉపాధ్యక్షుడు భీమరాజు ఒక ప్రకటనలో తెలుపుతూ తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి నరేంద్ర వాక్యాలను తీవ్రంగా ఖండించడం జరుగుతుందని పత్రికా ముఖంగా తెలిపారు. పార్టీ అధిష్టాన నిర్ణయాలను గౌరవించి ప్రతి ఒక్కరుపనిచేయాలి తప్ప పార్టీ నిర్ణయాలను తప్పు బట్టి పార్టీకి. పార్టీ నాయకులకు వ్యతిరేకంగా మాట్లాడిన తప్పుడు ప్రచారం చేసిన పార్టీ నుండి కఠిన చర్యలు ఉంటాయని వారు తెలిపారు. గాలి నరేంద్రకు .గంగులకు వ్యక్తిగతంగా ఎన్ని గొడవలు ఉన్న పార్టీకి సంబంధం లేదని అన్నారు. అంకితభావంతో పనిచేసే వారికే పార్టీలో చోటు ఉంటుందని పార్టీ ద్రోహులకు చోటుండదని వాక్యానించారు ఈ విషయం నాయకులు గమనించి పార్టీ నిబంధనల ప్రకారం నడవాలని లేకుంటే ఉపేక్షించేది లేదని ఇద్దరు నాయకులు స్పష్టం చేశారు. కార్యదర్శి నరేంద్ర పార్టీ పదవి పొంది పార్టీ నాయకులపై అనుచిత వాక్యాలు చేయడం సమంజసం కాదని పార్టీ అన్ని విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటుందని ఇది గమనించాలని కోరారు. ఒకే పార్టీలో ఉంటూ పార్టీ నాయకులు పైబురదజల్లడం సమంజసంకాదని కార్యదర్శి నరేంద్ర వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో నరేంద్ర వైఖరి పై అధిష్టానానికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## ఆ నలుగురు సేవా సమితిఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయం




**గుంతకల్లు డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని భాగ్యనగర్కు చెందిన కావలి పురుషోత్తం నవంబర్ 20వ తేదీన ఆటలో ఉరుకుంద ఈరన్న స్వామి దర్శనం కోసం కుటుంబ సభ్యులతో వెళ్తుండ గా, చర్చ్ స్కూల్ వద్ద ఆటో బోల్తా పడటం వలన తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదంలో పురు షోత్తం గారికి కాలు విరిగినది. పురు షోత్తం కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యం లో,ఈ విషయం గురించి వరసిద్ది వినాయక కమిటీ సభ్యులు"ఆ నలుగురు సేవా సమితి" వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. పరిస్థితిని అర్థం చేసుకున్న మంజుల వెంకటేష్ వెంటనే స్పందించి, సమితి తరఫున పురుషోత్తం కి రూ:10, 000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో "ఆ నలుగురు సేవా సమితి" సభ్యులు చక్రపాణి, లింగేశ్వర్ పాల్గొన్నారు.

## బిజ్జంపల్లి లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ...




**ఉదయగిరి డిసెంబర్ 5(ప్రజా జ్యోతి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం అన్ని పాఠశాలల్లో శుక్రవారం జరపడం జరిగింది. అందులో భాగంగా ఉదయగిరి మండలం బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మార్చిలో జరిగే పబ్లిక్ పరీక్షకు స్టడీ అవర్స్ లో చదువుకునేందుకు విద్యార్థులకు ఇబ్బంది కలక్కుండా విద్యార్థుల కోరిక మేరకు వంద రోజులు స్టడీ అవర్స్ సవ్యంగా కొనసాగాలని సంకల్పంతో 06-12-2025 నుండి 15-03-2026 జరగబోవు సౌకర్యార్థం "ఎస్ కే ఆర్ ఫాండేషన్" కొండాపురం మండలం సత్యవోలు అగ్రహారం గ్రామ వాస్తవ్యులు రామకృష్ణ యాదవ్ గారు 25000/- విలువ కలిగిన స్టడీ ఛైర్స్ , పాడ్స్ లను ప్రధానోపాధ్యాయులు . మాధవరావు సర్పంచ్ లక్కు రమణమ్మ , ఎస్ఎంసి చైర్మన్ అంకణ. కవిత సభ్యులు, చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది..వారికి పాఠశాల ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ చైర్మన్ సభ్యులు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# 7వ తేదీన ఆవాజ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి....!



**ఉదయగిరి డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఉదయగిరి మండలంలో 7వ తేదీ జరుగు నెల్లూరు జిల్లా 5 వ ఆవాజ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ముస్లిం మైనార్టీ నాయకులుఅవాజ్ కమిటీ సభ్యులు సానుభూతిపరులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఉదయగిరి మండల కమిటీ జయప్రదం చేయమని కోరడమైనది జరిగింది ఈ కార్యక్రమంలో అవాజ్ కమిటీ సభ్యులు నాయబ్ రసూల్ షబ్బీర్ ఖాజావలి మసీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.


# యువతలో అగ్రి-ఇన్నోవేషన్ పెంపుకు కేవీకే బనవాసి ప్రత్యేక కార్యక్రమం

### ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి




**ఎమ్మిగనూరు డిసెంబర్ 05(ప్రజా జ్యోతి):** కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిలో పీఎం శ్రీ కేంద్రియ విద్యాలయ, కర్నూలుకు చెందిన 158 మంది విద్యార్థుల కోసం ప్రత్యేక ఎక్స్‌పోజర్ విజిట్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా కేవీకే శాస్త్రవేత్తలు విద్యార్థులకు కేవీకే యొక్క మండేట్లు, వ్యవసాయ సాంకేతికతల విస్తరణలో కేవీకే పాత్ర, రైతులకు అందించే శిక్షణా కార్యక్రమాలు, ప్రాంతీయ వ్యవసాయసమస్యలు%-% పరిష్కారాల అనుసంధానం వంటి అంశాలపై శాస్త్రీయ రీతిలో అవగాహన కల్పించారు. ప్రత్యేకించి, వ్యవసాయ శాస్త్రం, బయోటెక్నాలజీ, సస్టైనబుల్ ఫార్మింగ్, అగ్రో-ఇకోలాజికల్ విధానాలపై విద్యార్థులకు ప్రాయోగిక జ్ఞానం అందించబడింది.ఈ సందర్భంగా కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె. రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ, "ప్రస్తుత వ్యవసాయ రంగం వాతావరణ మార్పులు, నేల పోషక లోపాలు మరియు నీటి వనరుల కొరత వంటి అనేక శాస్త్రీయ సవాళ్లను ఎదుర్కొంటోంది. యువత వ్యవసాయాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకొని అగ్రి%-%ఇన్నోవేషన్ వైపు అడుగులు వేయడం అత్యంత అవసరం. కేవీకేలు ప్రెసిషన్ అగ్రికల్చర్, బయో కంట్రోల్ పద్ధతులు, క్లైమేట్-స్మార్ట్ టెక్నాలజీలు వంటి ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు చేరవేయడంలో కీలక వేదికలుగా పనిచేస్తున్నాయి. నేటి విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలు, అగ్రి-ఇన్నోవేటర్లు, టెక్నాలజీ అభివృద్ధి దిశగా ముందుకు సాగి దేశ ఆహార భద్రతను బలోపేతం చేస్తారని విశ్వసిస్తున్నాం" అని తెలిపారు.అలాగే, ప్రపంచ నేల దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని, కేవీకే బనవాసి ఆధ్వర్యంలో వేటర్నరీ పాలిటెక్నిక్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించబడాయి. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం ద్వారా నేల సంరక్షణ, నేల ఆరోగ్యం మరియు సస్టైనబుల్ వ్యవసాయం పట్ల అవగాహనను మరింతగా బలోపేతం చేశారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దొంగతనాలు అరికట్టేందుకు ప్రజలను జాగృతం చేస్తున్న ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసులు





**డిసెంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు దొంగతనాలను అరికట్టేందుకు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్న ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసులు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు టూ టౌన్ పరిధిలోని కాలనీలలో దొంగతనాల ను అరికట్టేందుకు టూ టౌన్ సి.ఐ యు.సదాశివయ్య ఆధ్వర్యంలో సిబ్బంది ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. పోలీస్ స్టేషన్ అధికారుల ఫోన్ నెంబర్లు ఉన్న పోస్టర్లను కాలనీల్లోని ఇళ్లకు అంటిస్తున్నారు. ఇంటికి తాళాలు వేసి వెళ్ళేటపుడు సమీప పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల ఇంటిపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. బంగారు, వెండి తదితర విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్ లలో భద్రపరచుకోవడం వల్ల దొంగతనానికి ఆస్కారం ఉండదన్నారు. ఇతర ఊర్లకు వెళ్ళేటపుడు పోలీస్ శాఖ ఉచితంగా అందిస్తున్న ఎల్.హెచ్.ఎం.ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు బహిరంగ ప్రదేశాలలో వెళ్ళేటపుడు బంగారు ఆభరణాలు కనిపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చోరీల నిరోధానికి వీలయిన వారు ఇంటి వద్ద సి.సి కెమెరాలు అమర్చుకోవాలని ప్రొద్దుటూరు టూ టౌన్ సి.ఐ యు.సదాశివయ్య తెలిపారు.

# కూటమి ప్రభుత్వం రెడ్లపైన కుట్ర

### రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి ధ్వజం

**డిసెంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి గడప స్టాఫ్ రిపోర్టర్** రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గ్రేటర్ రాయలసీమ మరియు పాలనాడు వరకు దాదాపు 76 మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే స్థానాలలో రెడ్ల ఓట్లే డిసైడింగ్ ఫ్యాక్టర్. ఈ ప్రాంతంలో ప్రధానంగా బాత్తాయి, మొక్కజొన్న, అరటి, మామిడి, పొగాకు, ఉల్లి, టమోటా, సెనగ, వరి లాంటి పంటలు పండిస్తారు. ఈ పంటలు పండించేవారిలో సింహాబాభాగం రెడ్లదే. ఈ పంటలకు కనీస మద్దతు ధర చంద్రబాబు అండ్ కో కల్పించకుండా రెడ్లు మొత్తం అప్పుల పాలు చేశారు. చంద్రబాబు అండ్ కో రెడ్లను ఆర్థికంగా దెబ్బతీస్తే ఆటోమేటిక్ గా రాజకీయంగా బలహీనపడతారు అనేది వీరి స్ట్రాటెజీ. అందుకే ఏ ఒక్క పంటకు కనీస మద్దతు ధర కల్పించకుండా, దళారులను పెట్టి రూపాయి, అర్ధరూపాయికి కేజీ ల లెక్కన పంటలను కొని వారు నిర్మించిన హెరిటేజ్ ఫ్రెష్, ప్యూర్ అండ్ న్యాచురల్



లాంటి సంస్థలు కొని డబల్, ట్రిబుల్ ప్రైస్ కీ అమ్ముతున్నారు. ఈ సూపర్ మార్కెట్స్ బ్లాక్ మని కీ కేంద్రాలు. వీళ్ళు కలెక్ట్ చేసిన క్యాష్ కీ టాక్స్ కట్టవలసిన అవసరం లేదు. ఈ డబ్బు మళ్ళీ ఎలక్షన్స్ లో ఓట్లు కొనడానికి వీరికి పనికొస్తుంది. రెడ్లు మారాలి. ఆర్థికంగా, రాజకీయంగా బలంగా ఉన్న వారు, జాతిని పునర్నిర్మించడాకి సహాయ, సహకారాలు అందించాలి. లేకపోతే రెడ్లు శాస్వితంగా నష్టపోతారు. ఇప్పటికే 2009 నుంచి మనల్ని పట్టించుకొనే నాయకుడే లేరు. 2019 - 2024 ఆంధ్రలో వచ్చిన ప్రభుత్వం కావచ్చు, ప్రస్తుతం తెలంగాణాలో ఉన్న ప్రభుత్వం కావచ్చు, పేరుకే రెడ్ల నాయకులు అధికారంలో ఉన్నారు, ఆర్థిక సహాయం, లబ్ది మొత్తం కమ్యూనిటీ వారికే. మనవాళ్లు సంపాధించిన సంపాదను విదేశాలకు తరలిస్తున్నారు. కానీ, వీళ్లు రాజకీయంగా ఎదగటానికి రెడ్లు కావాలి. మనఖర్మ. కులం రాయకీయ నాయకుల మీద, వారి పార్టీలమీద ఆధారపడినంతకాలం మనకు ఈ గతి తప్పదు. కర్ణాటకలో లింగాయత్ లాగా కులం రాజకీయాన్ని సాశించాలి. రెడ్లు, రెడ్ల నాయకులు ఆలోచించండి. లేకపోతే భవితరాలు పేరుపక్కన రెడ్డి అని పెట్టుకోవడాని సంకోచిస్తారు. జాతి అంతరించిపోతుందని సురేంద్ర రెడ్డి పత్రికా ముఖంగా వాపోయారు.

# దివ్యాంగులు సమాజానికి ఆదర్శం డోన్ డిఎస్పి శ్రీనివాస్

**డోన్ ప్రజాజ్యోతి :** పట్టణ స్థానిక పాత ఎస్.కె.పి. హైస్కూల్ ప్రాంగణం నందు సెక్రెడ్ పల్లవి, విశ్వక్రాంతి దివ్యాంగుల సమాఖ్యల ఆధ్వర్యంలో దివ్యాంగుల సాధికారత ఫోరం సహకారంతో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల వారోత్సవాలు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా దివ్యాంగులంతా పట్టణంలో ర్యాలీ నిర్వహించి దివ్యాంగుల హక్కులకై నినదించారు. గాంధీ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన డోన్ డీఎస్పీ శ్రీనివాస్ హాజరై దివ్యాంగులు సమాజంలో ఎంతో విలువలతో జీవిస్తున్నారని వారు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. దివ్యాంగులను ఎవరైనా కించపరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డోన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ భాషా మాట్లాడుతూ దివ్యాంగులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలియజేశారు. డోన్ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ హనీఫ్ మాట్లాడుతూ దివ్యాంగులు సదరం ధ్రువపత్రాలను పొంది ప్రభుత్వ పథకాలను అందుబాటు చేసుకోవడానికి కృషి చేస్తున్నామనీ, దివ్యాంగుల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు డోన్ శాఖ మేనేజర్ జయదేవి మాట్లాడుతూ అర్హత కలిగిన దివ్యాంగుల పొదుపు సంఘాలకు రుణాలు మంజూరు చేయడంలో తమ బ్యాంకు ముందుంటుందని తెలియజేశారు.దివ్యాంగుల సాధికారత ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బీసీ నాగరాజు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా దివ్యాంగుల సమస్యల కోసం పోరాటం చేయడానికి డి.ఈ ఎఫ్ వేదికను ఏర్పాటు చేశామని, దివ్యాంగుల పక్షాన ఎల్లవేళలా పోరాటం చేస్తూ హక్కుల సాధన ధ్యేయంగా ముందుకు కదులుతున్నామని తెలిపారు. సెక్రెడ్ ప్రతినిధులు మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సెక్రెడ్ సంస్థ దివ్యాంగుల కోసం కర్నూలు మరియు నంద్యాల జిల్లాలలో పనిచేస్తున్నదని ముఖ్యంగా వైద్య పునరావాసం పై సాధించడంతోపాటు, డోన్ మండలం జగదుర్తి భారత్ పెట్రోలు బంకు సమీపంలో దివ్యాంగుల కృత్రిమ అవయవాలు మరియు సహాయపరికరాల తయారీ కేంద్రం ద్వారా సహాయ పరికరాలను అందుబాటు చేస్తున్నదని ఈ సేవలను సద్విని యోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సెక్రెడ్ ఏరియా కోఆర్డినేటర్ శివశంకర్ మాట్లాడుతూ 2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేస్తే దివ్యాంగుల సాధికారతకు ఎంతగానో దోహదపడు తుందని 5% శాతం రిజర్వేషన్ ప్రకారం ప్రభుత్వ పథకాలను అందు బాటు చేయడంతో పాటు దివ్యాంగులకు ఇళ్లపట్టాలను అం దించి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్ర మంలో సెక్రెడ్ మండల కోఆర్డినేటర్లు వాసుదేవుడు, బాలకుల్లా యమ్మ వీరేషమ్మ, పల్లవి, విశ్వక్రాంతి మండల దివ్యాంగుల సమాఖ్య అధ్యక్షులు ఉదయ్ భాస్కర్ తిరుపతయ్య, రాజేంద్ర, ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, కార్యదర్శులు పెద్దన్న, వెంకటేశ్వర్లు, అడ్వకేట్ బాలకృష్ణ దివ్యాంగుల నాయకులు మహేష్, మాణిక్యాలు, వెంకటేష్ ఆచారి, రవి, వీరాంజనేయులు, జయ న్న కొండారెడ్డి గిడ్డారెడ్డి, ఎస్ కే పి హైస్కూల్ రమేష్ తదిత రులు పాల్గొన్నారు.



# వరి మొక్కజొన్న సీడ్స్ విత్తనాలపై 22 లక్షల రూపాయలు సీజ్

### వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి



**ఎమ్మిగనూరు డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ట్యాంక్ బండ్ రోడ్ లో ఉన్న శివ కిరణ్ ట్రేడర్స్, గంజెల్ల రోడ్ లో క్రాంతి ఆగ్రో ట్రేడర్ నందు (గోడౌన్) అనధికారి కంగా విత్తనాలు నిలువ ఉంచి వ్యాపారం చేస్తున్నారు ఇందు లో విత్తన దుకాణము తనకి లో భాగంగా మూడు రకాల కంపెనీలు అనగా పెన్నా సీడు, కోర్ సీడు( మొక్క జొన్న) మరియు వరి( టీ స్టెయిన్స్) విత్తనాలను అనధికారికంగా నిలువ ఉంచి వ్యాపారం చేస్తున్నారు ఇందులో బాగంగా 6A కేసు నమోదు చేసి మరియు విత్తనాలను జప్తు చేసి జిల్లా తగు చర్యలు నిమిత్తము జాయింట్ కలెక్టర్ వారి కోర్టుకు సమర్పించడం అయినది. మొత్తం దీని విలువ రూ 2222500/- ( 22 లక్షల ఇరువై రెండు వేల ఐదు వందల రూపాయలు)ఇందువెంట సహాయ వ్యవసాయ సంచాలకులు ఎమ్మిగనూరు మహమ్మద్ ఖాద్రి, మండల వ్యవసాయ అధికారి, ఎమ్మిగనూరు, ఏం.శివశంకర్, వ్యవసాయ విస్తరణ అధికారి నరసింహులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ విద్యార్థుల సమావేశం కార్యక్రమం




**ఆళ్లగడ్డ డిసెంబర్ 05 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దుల పాపమ్మ పెద్ద మద్దిలేటిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల-ఆళ్లగడ్డ ఆవరణలో మెగా పేరెంట్స్ టీచర్స్ విద్యార్థుల సమావేశం నిర్వహించడం జరిగినది. .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ జి. రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించి విద్యార్థుల గురించి ఉపన్యసించడం జరిగినది. ఈ కార్యక్రమ తదనంతరము విద్యార్థులకు అర్ధ సంవత్సర పరీక్షలలో ప్రథమ ద్వితీయ తృతీయ శ్రేణిలలో మార్కులను పొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగినది.

# తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ




**ఎమ్మిగనూరు డిసెంబర్ 05(ప్రజా జ్యోతి) :** పట్టణంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలికల కాలేజ్ మరియు ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించిన మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల 3.0 ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొని ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమైనదని, వారు బాధ్యతగా ఉన్నప్పుడు మాత్రమే పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని వ్యాఖ్యానించారు.డిజిటల్ టెక్నాలజీని చదువుల కోసం మాత్రమే వినియోగించటానికి సూచిస్తూ దారితప్పించే విషయాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.ప్రభుత్వం అన్ని వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు పుస్తకాలు, బ్యాగులు, షూస్,యూనిఫార్ములు మరియు డొక్కా సీతమ్మ భోజన పథకం ద్వారా పోషకాహారం అందిస్తున్నట్టు తెలిపారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు మొదటి గురువులు ఉపాధ్యాయులే అయినందున వారి సేవలను ఆయన ప్రశంసించారు.తరువాత చదువులో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, ఎన్ సి సి మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు మరియు రాబోయే పరీక్షల్లో పూర్తిస్థాయిలో ప్రయత్నించి ఉత్తమ ఫలితాలు సాధించి ఎమ్మిగనూరుకు రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంక్ తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి విద్యార్థులు,తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు.తరువాత పాఠశాల మౌలిక సదుపాయాలు, క్రీడా సౌకర్యాలు మరియు ఇతర అవసరాలపై ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పాఠశాల విద్య కమిటీ చైర్మన్, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# హై స్కూల్ కి 15 లక్షలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**కొడవలూరు డిసెంబర్ 5 ప్రజా జ్యోతి :** మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ తో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఒకే వేదిక పై తీసుకోచ్చేలా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖా మంత్రి లోకేష్కు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియచేసారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ లో పాల్గొనేందుకై కొడవలూరు మండలం రాజుపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. హై స్కూల్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన ఆమె తరగతి గదులలోనికి వెళ్లి విద్యార్థినీ, విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ కళాకృతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థ పనితీరు మెరుగు పడాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం వుండాలన్నారు. రాజుపాళెం హైస్కూలులో అత్యవసర మౌలిక సదుపాయాల కల్పనకై విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 15 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఛైర్మెన్ ఐఏఎస్ అధికారి పివి కృష్ణయ్య రాజుపాళెం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థేనని పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. 300 కు పైగా విద్యార్థినీ, విద్యార్థులు విద్యనభ్యసించే ఈ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పిలునిచ్చారు. పిల్లలను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లి తండ్రులదే కీలక పాత్రన్నారు. తల్లి తండ్రులు పిల్లల కోసం కొంచెం సమయం వెచ్చించి వారి బాగోగులు తెలుసుకోవడంలో ప్రత్యేక చొరవ చూపాలన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిని విద్యను అందించాలని ఆమె అధ్యాపకులను కోరారు. పిల్లలకు నైతిక విలువలు బోధించేందుకు ఒక టీచర్ ను కేటాయించి ప్రత్యేక క్లాస్ నిర్వహించాలని ఆమె సూచించారు. సోషల్ మీడియా ద్వారా తెలుసుకునే మంచి చెడులపై స్వీయ విశ్లేషణ చేసుకొని మంచిని మాత్రమే స్వీకరించాలని పిల్లలకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దిశా నిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో మంత్రి లోకేష్ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారనన్నారు. క్లాస్ కు ఒక టీచర్ విధానం, నాణ్యమైన సన్న బియ్యంతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరిట కిట్స్, యూనిఫామ్స్ అందచేసి ఆదర్శ ప్రాయంగా నిలిచారన్నారు. ప్రాధమిక విద్య అభ్యసించే ప్రతి ఒక్కరికి తల్లికి వందనం అందచేశామన్నారు. అధికారులతో మాట్లాడి స్లాబ్ లీకేజీలను అరికట్టడంలో పాటు అదనపు గదుల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ యిచ్చారు. తల్లి దండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని విద్యార్థులకు ఆమె హితోపదేశం చేశారు. క్రమశిక్షణతో చదువుకుంటూ ఉత్తమ విద్యార్థులుగా రాణించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు, హై స్కూల్ హెడ్ మాస్టర్ ఓబులేసు, ఎంఈఓ 1 ప్రసన్నకుమారి, ఎంఈఓ 2 అంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం విజయవంతం

**నందవరం డిసెంబర్ 05(ప్రజా జ్యోతి):** విద్యార్థులు పునాది నుంచే సత్ప్రవర్తనతో మెలగాలని ప్రధానోపాధ్యాయులు బందే నవాజ్ తెలిపారు. గురువారం నందవరం మండలం హలహర్వి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,డిపిఈపి పాఠశాలలో జరిగిన మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల 3.0 ఆత్మీయ సమావేశం ప్రధానోపాధ్యాయుల బందే నవాజ్,బసవరాజు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదు,గ్రామ టిడిపి అధ్యక్షులు ఎర్రన్న, క్లస్టర్ ఇంచార్జ్ బోయ నాగరాజు,టిడిపి మండల కార్యదర్శి ప్రభుదాసు,మాజీ సర్పంచ్ దాసు,నాయకులు జగన్నాథ్ రెడ్డి, బోయ వెంకట రాముడు,బోయరాగప్ప, ఎర్రం నాయుడు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దబడడానికి ఉపాధ్యాయుల స్ఫూర్తి ఎంత కీలకమో తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ప్రధానమన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రపంచ దేశాల్లోని మెరుగైన విద్యా విధానాలను పరిశీలించి,రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ తల్లికి వందనం నెరవేర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు సీఎం చంద్రబాబు భరోసా కల్పించారన్నారు. పాఠశాలలో టీచర్లు కొరత లేకుండా మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయులను భర్తీ చేశారన్నారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సహకారంతో పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తూ,మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధ్యానత ఇస్తున్నారన్నారు. విద్యార్థి విద్యార్థినుల తల్లిదండ్రులు తమ పిల్లలను పనికి తీసుకు వెళ్లకుండా పాఠశాలకు పంపించి వారి బంగారు భవిష్యత్తును కాపాడాలన్నారు. అనంతరం విద్యార్థిని,విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు,నాయకులు ఏసేపు,కార్పెంటర్ కాజా,గొల్ల రవి, బోయ కాసిం ,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.




# ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ కాశింవాలి

ప్రైవేట్ పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు




**నందవరం డిసెంబర్ 05(ప్రజా జ్యోతి ):** మండలంలోని మాచాపురం గ్రామం నందు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. స్కూల్ హెచ్ఎం ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్ ముఖ్య అతిథులుగా టీడీపీ కన్వీనర్ కాసింవలి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి సహకారంతో ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక వసతులు కొరత లేదని ఎన్నికల ముందు ఇచ్చిన తల్లికి వందనం హామీని నెరవేర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను పనికి తీసుకువెళ్లకుండా బడికి పంపించి వారి భవిష్యత్తు బాగుపడేలా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పడేసాబ్ పాఠశాల చైర్మన్ మునిస్వామి మరియు గ్రామ టిడిపి నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తుగ్గిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెగా పేరెంట్స్ మీటింగ్

ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి



**తుగ్గలి డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ విద్యాశాఖ మంత్రి ఆదేశాల మేరకు తుగ్గలి గ్రామంలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర ఎం ఈ ఓ రమా వెంకటేశ్వర్లు గౌడ్,కు ప్రధానోపాధ్యాయుడు ఆగస్టీన్,కు వ్యమాయ ఉపాధ్యాయుడు చందు నాయక్ కు శాలువా కప్పి సన్మానించారు, అనంతరం తుగ్గలి నాగేంద్ర,మాట్లాడుతూ పిల్లల భవిష్యతు విద్య తోనే సాధ్యమౌతుంది అని పిల్లలను వలస తీసుకెళ్లకుండ పిల్లల విద్యాభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులను కోరిన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర ఈ కార్యక్రమంలోమాజీ జడ్పిటిసి తుగ్గలి కే వరలక్ష్మి గ్రామ సర్పంచ్ సి.రవి ప్రసాద్ తుగ్గలి ఎమ్మార్వో రవి, ఎంఈఓ రామ వెంకటేశ్వర్లు ప్రధాన ఉపాధ్యాయులు ఆగస్టీన్, వ్యామాయ ఉపాధ్యాయులు చందు నాయక్, సుధాకర్, తుగ్గలి టిడిపి నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో పాల్గొన్న కడప ఎమ్మెల్యే

**డిసెంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప నగరంలోని గాంధీనగర్ హై స్కూల్ లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ (ఎం. పి. టి. 3.0) కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె ఆసక్తిగా తిలకించారు. పిల్లల పాటలు, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మాధవి బహుమతులు అందజేసి, వారిని అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, హెడ్మాస్టర్, స్కూల్ చైర్మన్ అనురాధ, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ముఖ్య నాయకులు కడప నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉస్మాన్, ఏపీ లేబర్ వెల్ఫేర్ బోర్డ్ సభ్యులు లోమడ చంద్రమోహన్ రెడ్డి, పాలకొం దరా య స్వామి టెంపుల్ చైర్మన్ రెడ్డయ్య యాదవ్, 19వ డివిజన్ ఇంచార్జి జి. రాణి, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# అంబేద్కర్ గురుకుల పాఠశాల అభివృద్ధికి 75 లక్షలు మంజూరు చేయించాం - రామచంద్రారెడ్డి




**డిసెంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** బి.కోడూరు మండల పరిధిలోని సగిలేరు అంబేద్కర్ గురుకుల పాఠశాల పలు అభివృద్ధి పనులకు టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.75 లక్షలు మంజూరు చేయించామని మండల టిడిపి అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్– టీచర్స్ మీట్ హాజరయ్యారు.. ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ఈ పాఠశాలను బ్రహ్మంగారిమఠంలో ఉన్న మహా గురుకులానికి షిఫ్ట్ చేయాలని ఆలోచన వచ్చిన వెంటనే టిడిపి ఇన్చార్జి రితీష్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ ను కలసి పాఠశాలను ఈ ప్రాంతంలోనే ఉండేలా కృషి చేశామన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.75 లక్షలు మంజూరు చేయించామన్నారు. అతి త్వరలో ఈ కళాశాల నుండి ఒకరిని మా పార్టీ తరఫున ఒక కమిటీగా ఏర్పడి రితీష్ రెడ్డి ద్వారా మంత్రి నారా లోకేష్ ను కలసి పాఠశాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు రావాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ద్వారా అన్ని విధాల అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ,విద్యా కమిటీ చైర్మన్ రామయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# చెరువు పరిసర ముంపు ప్రాంతాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

- 10 లక్షలతో చెరువు కట్ట పటిష్టతకు చర్యలు
- ఎడ తెరిపి లేని వర్షాలతో చెరువు పరిసర జనవాసాలు జలమయం.
- ముంపు ప్రాంత వాసులకు పరామర్శ, భోజన వసతి తదితర సహక చర్యలకు ఆదేశాలు.



**కోవూరు డిసెంబర్ 5 ప్రజా జ్యోతి :** కోవూరు చెరువు కట్టపై ప్రమాదకర పరిస్థితులలో నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి చెరువు కట్ట పటిష్ట పరుస్తామన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలతో ముంపుకు గురైన చెరువు పరిసర ప్రాంతాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. గుమ్మళ్ల దిబ్బ హైస్కూల్ లోని పునరవాస కేంద్రంలో ఉంటున్న వరద బాదితులకు భోజనం వసతి కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు. బలహీనంగా ఉన్న చెరువు కట్ట, కలుజ ప్రాంతాన్ని ఆమె పరిశీలించారు. చెరువు పరిసర ప్రాంతంలో జనవాసాలకు భవిషత్తులో ఎటువంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు 10 లక్షలతో చెరువు కట్ట పటిష్ట పరుస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. చెరువు కట్ట పై నివాసం ఉంటున్న 70 కుటుంబాల వారికి పక్కా ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరై ఉన్నాయని వారిని అక్కడికి తరలించి చెరువు కట్ట పటిష్టత పనులు చేపడతామన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి. ఈ కార్యక్రమంలోకోవూరు మండల టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంత మల్లారెడ్డి, యాకశిరి వెంకటరమణ రమణమ్మ, సాయి రెడ్డి మరియు హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# కళింగ ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ముమ్మరంగా ఏర్పాట్లు

- ఈ నెల 7 వ తేదీన వైశ్యరాజు కన్వేషన్స్ లో సమావేశం
- పార్టీలకు అతీతంగా జరగబోయే సమావేశానికి కళింగ కుటుంబ ప్రతినిధులు అందరూ హాజరు కావాలి
- పిలుపునిచ్చిన కళింగ కుటుంబ ఆహ్వాన కమిటీ



**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్ :** ఈ నెల 28 వ తేదీన నిర్వహించబోయే కళింగ ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు ఈ నెల 7 వ తేదీ ఆదివారం నాడు వైశ్యరాజు కన్వేషన్ నందు ఆత్మీయ కలయిక కార్యక్ర మానికి సంబంధించి కళింగ కుటుంబ ఆహ్వాన కమిటీ సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా జరగబోయే ఈ సమావేశానికి పొందూరు , ఆమదాలవలస , ఎచ్చెర్ల మండలాల్లో ఉంటున్న కళింగ కుటుంబ ప్రతినిధులు అందరూ ఎన్ని పనులు ఉన్నా తమ బాధ్యతగా ఈ సమావేశానికి హాజరై కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని వారు పిలుపునిచ్చారు. ఆత్మీయ కలయిక కార్యక్రమానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలు , ఏర్పాట్లు గురించి ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటీ కు వెళ్ళే దారిలో ఉన్న కీ. శే. చౌదరి సత్యన్నారాయణ తోట వద్ద జరగబోయే కళింగ ఆత్మీయ కలయిక కార్యక్రమానికి ఉత్తరాంధ్ర మూడు జిల్లాల నుండి కళింగ కుటుంబ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. కావునా ప్రతీ ఒక్కరూ 7 వ తేదీ ఆదివారం నాడు జరగబోయే సమావేశంలో హాజరై కార్యక్రమం జయప్రదంగా నిర్వహించేందుకు తమ సూచనలు , సలహాలు అందించాలని కోరారు.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా మెగా తల్లితండ్రుల ఆత్మీయ సమావేశంలి




**డోన్ ప్రజాజ్యోతి :** పట్టణం నందు ఆదర్శ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన మెగా పీటీమ్ కి ముఖ్యఅతిథిగా హాజరైన ఉడుములపాడు సర్పంచ్ రాధమ్మ , అలాగే స్టేట్ అబ్జర్వర్ గా డి ఎల్ డి ఓ నరసింహ రెడ్డి మరియు కో ఆప్టర్ నెంబర్ రాఘవేంద్ర గౌడ్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కేశిరాజు శ్రీనివాస్ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞను విద్యార్థుల తల్లిదండ్రులచే చేయించారు. మరియు పాఠశాల అకాడమీ ప్రాముఖ్యతను గురించి వివరించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి స్టేట్ అబ్జర్వర్ డి ఎల్ డి వో నరసింహారెడ్డి విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికను మరియు విద్యార్థుల విద్య అవగాహనను గూర్చి మరియు తల్లిదండ్రుల పాత్రను గూర్చి చర్చించారు. అలాగే కార్యక్రమంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షకు సంబంధించి, 100 రోజులు యాక్షన్ ప్లాన్ గూర్చి మరియు ఇంటర్మీడియట్ పరీక్షకు సంబంధించిన సంకల్పం గూర్చి, ఉపాధ్యాయులు మనోహర్, మరియు పవన్ వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మానవ విలువలు గల నీతి పద్యాలను చక్కగా పాడారు, మరియు ప్రసంగించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభా పాటవాలను తెలుసుకున్నారు. మెగా పీటీమ్. 3.0 కేశిరాజు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే చొరవతో కాలువ పూడికతీత



**విడవలూరు డిసెంబర్ 5 ప్రజా జ్యోతి :** మండలంలోని రామతీర్థం గ్రామంలో ద్విత్వ తుఫాన్ ప్రభావంతో మండల వ్యాప్తంగా గత ఐదు రోజుల విరామం లేకుండా భారీ వర్షం కురవటం వల్ల రామతీర్థం పంచాయతీలోనిరైతుల పొలాల్లో నీట మునిగి రైతులందరూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న కారణంగా ఆ సమస్యను కోవూరు నియోజకవర్గం శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే ఎమ్మెల్యే స్పందించి. ఆ గ్రామ టిడిపి నాయకులకు చెప్పి శుక్రవారం జెసిపి ని పంపించి. ఎల్లవ కాలవ పూడికతీత మరియు దేవస్థానం కోనేరు కొత్త తూములు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవులు వాసు, పొనాడి చంద్రశేఖర్,దేవాలయం చైర్మన్ అత్తిరాల సురేష్ కృష్ణ,వెంకట రమణయ్య, పురిని హరి, చరణ్, సుకుమార్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# రామతీర్థం హైస్కూల్లో మెగా పేరెంట్స్ డే

**. ముఖ్య అతిథులుగా టీడీపీ నాయకులు ఆవులు వాసు .**




**విడవలూరుడిసెంబర్ 5 ప్రజా జ్యోతి :** మండలంలోని రామతీర్థం జడ్పీ పి హైస్కూల్లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. దానికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకుడు ఆవులు వాసుని స్కూల్ యాజమాన్యం ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆవులు వాసు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నాయకత్వంలో, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన కోవూరు నియోజకవర్గం శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ స్కూళ్లలో రాష్ట్రమంతా మెగా పేరెంట్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అదేవిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య వ్యవస్థలు మధ్యాహ్న భోజన పథకాన్ని డొక్కా సీతమ్మ పేరు పెట్టడం అలాగే బ్యాగులపై సర్వేపల్లి రాధాకృష్ణ పేరు పెట్టడం తల్లిదండ్రులకు విలువైన పెంపొందించకే తల్లికి వందనం అనే పేరు పెట్టడం గురువుల పట్ల తల్లిదండ్రులు పట్ల సమాజం పట్ల వారికి విలువ పెంపొందించేందుకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే మన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గంలో ఉన్న విద్యార్థులందరికీ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అందించడం జరుగుతుందని అన్నారు. మీ బిడ్డ పాఠశాలలో ఎలా చదువుకుంటున్నాడు చదువుకుంటుంది వారి ప్రవర్తన ఎలా ఉంది? వారికి ఏ అంశాలకు ఆసక్తి ఉంది ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు అనే విషయాలు తెలుసుకోవడానికి ఉపాధ్యాయులుతో పాటు ముఖాముఖిగా మాట్లాడడానికి ఇదే ఒక గొప్ప వేదిక అంటూ నైతిక విలువలు సామాజిక బాధ్యత మరియు ఆరోగ్యకరమైన ప్రోత్సహించడం చాలా ముఖ్యమని. ఉపాధ్యాయులగా మీరు చదువుతోపాటు ఆటలు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వారి మానసిక మరియు శారీరక దృఢత్వాన్ని పెంచిన వారు అవుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆవులు వాసు, పొన్నాడి చంద్రశేఖర్, వెంకట రమణయ్య, పురిని హరి, సుకుమార్ చరణ్, పాఠశాల యజమాన్యం ఉపాధ్యక్షులు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# పంచేకొద్దీ పెరిగే సంపద విద్య, విజ్ఞానం మాత్రమే.

**తల్లిదండ్రులు డబ్బు, బంగారం,భూమిపై కాకుండా తమ పిల్లల భవిష్యత్తు అయినా విద్యా, విజ్ఞానంమే పెట్టుబడిగా భావించాలి: గుమ్మనూరు నారాయణ స్వామి**



**గుంతకల్లు డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగు ణంగా పాఠశాల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని అభి లాసిస్తూ నిర్వహిస్తున్న తల్లిదం డ్రులు,టీచర్ల మూడవ మెగా సమావేశానికి దోని ముక్కలు రోడ్డు కస్తూరిబాగాంధీ బాలికల ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కస్తూరిబా గాంధీ బాలికల ప్రభుత్వ పాఠశాలలో అడ్మిష న్లు దొరకడమే మీ అదృష్టం. ఎన్నో పెద్ద పెద్ద ప్రైవేట్ పాఠశా లల్లోనైనా ఇప్పుడు సులభంగా అడ్మిషన్లు దొరుకుతున్నాయి. దానికి కారణం కూటమి ప్రభు త్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో తీసుకొ చ్చిన సంస్కరణలు.తల్లికి వందనం పథకం ద్వారా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమం దికి 15వేల రూపాయలు, పదవ తరగతి వరకే ఉన్న మధ్యాహ్నం భోజనాన్ని ఇంట ర్మీడియట్ విద్యార్థుల వరకు పెంచి నాణ్యమైన సన్న బియ్యంతో మధ్యాహ్న భోజ నం అన్నపూర్ణమ్మ డొక్కా సీత మ్మ పేరును నామకరం చేసి అమలు చేయడం.గుంతకల్లు శాసనసభ్యులు ఎస్కేపి డిగ్రీ కళాశాలలో ప్రతిరోజు సుమా రు 150 మంది పల్లెటూరు నుంచి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నారు . ఇదంతా రేపటి భావితరాల భవిష్యత్తు వైన మీకోసమే. పంచేకొద్దీ పెరిగేది విద్య మరి యు విజ్ఞానం మాత్రమే. తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మార్గం నిర్దేశాలు చేయాలి.విద్య మాత్రమే కాకుండా కళ మరియు క్రీడ రంగాలలో కూడా రాణించాలి. గుంతకల్లు నియోజకవర్గం నుంచి రాష్ట్ర స్థాయి నుంచి గెలుపొంది దేశస్థాయి క్రీడా పోటీల్లో ఐదుగురు విద్యార్థు లు ఎంపిక అవడం చాలా సంతోషకరం.ఆ విద్యార్థులు ఈనెల 28వ తేదీ జరిగే పోటీల కు హాజరుకావడానికి గౌరవ శాసనసభ్యులు ప్రయాణ ఖర్చులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. పోటీత త్వం విద్యార్థులకు చాలా ముఖ్యం అలాగే స్నేహభావం కూడా.డాక్టర్లు,కలెక్టర్లు, పోలీసులు, ఎమ్మార్వోలు, ప్రభుత్వ అధికారులు ఎవరు అవుతారు అని అన్నప్పుడు చాలామంది చేతులు ఎత్తారు. కానీ రాజకీయ నాయకులు ఎవరో అవుతారంటే ఎవరు ఎత్తలేదు.ఈ భయాన్ని పోగొట్ట డానికే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అవగాహన కోసం మాక్ అసెంబ్లీని ఏర్పాటు చేసి రాష్ట్రం లో ఉన్న 175 నియోజకవర్గాల నుంచి విద్యార్థులను ఎంపిక చేసి స్పీకర్లుగా మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా స్థానాలలో కూర్చోబెట్టి చర్చ లు నిర్వహించారు. ఇదంతా మీరు టీవీల్లోనూ సెల్ఫోన్లోను చూసే ఉంటారు.రాబోయే రోజుల్లో ముఖ్యంగా బాలిక లకు 50% రిజర్వేషన్లు రాజకీ య భవిష్యత్తు ఉంటుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు, ప్రభుత్వం మీకు ఇస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని గొప్ప స్థాయికి చేరు కొని ఆనందమైన జీవితాలను అనుభవించాలని మనసారా కోరుకుంటున్నారు.అలాగే వేసవికాలంలో ఎండ తీవ్రతకు ఇబ్బందిగా ఉంటుందని ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో పాఠశాల ఉపాధ్యా యులు కోరగా తక్షణమే స్పందించి 10 సీలింగ్ ఫ్యాన్లను విరాల అందించిన చికెన్ కృష్ణ ని అభినందిస్తున్నాను. పాఠశా ల విద్యార్థులకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు 18,000 సాయం అందించిన చైర్మన్ ని అభినందిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,మండల విద్యాధికారులు, ఎంపీడీవో దేవదాసు,డి ఎల్ డి ఓ విజయలక్ష్మి,డాక్టర్ పత్తి హిమబిందు,సొసైటీ చైర్మన్ తలారి మస్తానప్ప మరియు కుటుంబ నాయకులు కార్యకర్త లు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు 12న జరిగే అంగన్వాడీల ధర్నాను విజయవంతం చేయండి.. (సిఐటియు)

**పత్తికొండ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి) :** ఈనెల 12న కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీల ధర్నాను జయప్రదం చేయాలని అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు చిట్టెమ్మ, కార్యదర్శి పద్మజ సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర, పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయం ముందు 12న జరిగే అంగన్వాడీ ధర్నా జరుగుతున్నట్లు పత్తికొండ సి డి పి ఓ. లలితకు వినతిపత్రం అందించారు. అనంతరం ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలపై ఈనెల 12వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వించే అంగన్వాడిల ధర్నా కార్యక్రమానికి ప్రతి ఒక్కరు టీచర్ మరియు ఆయా తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యమాల ద్వారానే హక్కులు సాధించుకో గలమని అంతు ల ేని యాపుల ద్వారా అంగన్వా డీలు సతమతం అవుతున్నారని అంతేకాకుండా అంగన్వాడి సె ంటర్లకు అధికారులే కాకుండా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా విజిట్ చేయడం విడ్డూ రంగా ఉందని ప్రభుత్వం ఎ క్కించిన యాపులు పనిచేయ డానికే సరిపోతుందని అంగ న్వాడీ సెంటర్లలో పూర్తిస్థాయి గా పిల్లలకు చదువు చెప్పలేక పోతున్నామని దీన్ని ప్రభుత్వం గమనించాలని వారు తెలియ జేశారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరిగే విశాఖపట్నంలో సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని వారు. పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు గోపాల్ దూదే కొండ లక్ష్మి సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.



# పొందూరు పట్టణంలో దొంగలు భీభత్సం

**- తాళాలు వేసి ఉన్న రెండిళ్లలో చోరీలు**

**- పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్. ఐ సత్యన్నారాయణ**

**- విచారణ చేపడుతున్న క్లూస్ టీమ్**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో దొంగలు రెచ్చిపోయారు. తాళాలు వేసి ఉన్న రెండిళ్లలో చోరీకి పాల్పడ్డారు. పొందూరు పట్టణం గాంధీ నగర్ వీధిలో మాడుగుల లక్ష్మీ ఇంటిలో గురువారం రాత్రి దొంగలు పది తులం బంగారం , రూ. లక్ష నగదు , వెండి వస్తువులు దొంగలించారు. గాంధీ నగర్ రెండవ వీధిలో ఎచ్చెర్ల పైడి రాజు ఇంట్లో గురువారం రాత్రి దొంగలు పడి అరతులం చిన్న పిల్లల బంగారు వస్తువులు ,వెండి వస్తువులు దొంగలించారు. బాధితులు ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్. ఐ వి సత్యన్నారాయణ కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్ శుక్రవారం నాడు దొంగతనం జరిగిన ఇంటిలో విచారణ చేపట్టారు.

# మహమ్మద్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ డే




**బద్వేల్ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ పట్టణం మహమ్మద్ కాలనీలో ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని స్థానిక హెడ్మాస్టర్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి సచివాలయ మహిళా కార్యదర్శి మీనా హాజరై పాఠశాల బాల బాలికలతో వారి తల్లిదండ్రులతో ముచ్చటిస్తూ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని వారి ప్రసంగంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాల బాలికల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా శుక్రవారం పండుగ వాతావరణం లో ప్రతి పాఠశాలలో తల్లి దండ్రులు - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**డిసెంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఉత్సాహంగా పాల్గొన్న తల్లిదండ్రులు,మైదుకూరు వనిపెంట బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు) లో ఏర్పాటు చేసిన కార్యక్రమము నకు ముఖ్య అతిథులు గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమమునకు విచ్చేసిన జిల్లా కలెక్టర్, మైదుకూరు శాసన సభ్యుల కు మేళతాలలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం. బి సి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన భవన సముదాయాన్ని జిల్లా కలెక్టర్,శాసన సభ్యులతో కలసి పరిశీలించారు. మెగా పి టి ఎం 3.0 కార్య క్రమం జ్యోతిప్రజల్వన,మా తెలుగు తల్లికి మల్లెపూ దండ తో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి ఈ ఓ శంషుద్దీన్,జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి సరస్వతి, బద్వేలు ఆర్ డి ఓ చంద్ర మోహన్, డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, తహసీల్దార్ రాజ సింహ్ నరేంద్ర, ఎంపిడిఓ శ్రీధర్ నాయుడు, ఎం పి పి థామస్, విద్యార్థినీవిద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు, దాతలు.

# తన భర్త ఇలారి ఆర్మ్ స్ట్రాంగ్ రాజు జ్ఞాపకార్థంగా.....

**ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సభ వేదిక.. నిర్మించిన అఖిల...**




**ఉదయగిరి డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఉదయగిరి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తన భర్త జ్ఞాపకార్థంగా ఇలారి ఆంస్ట్రాంగ్ రాజు పేరుతో సభావేదికను,నేడు శుక్రవారం హెడ్మాస్టర్ జి. శ్రీనివాసరావు ద్వారా ప్రారంభించడం జరిగింది. ఈ సభా వేదికను సుమారు 60 వేల రూపాయలతో ఆయన ధర్మపత్ని అఖిలా సుల్తానా మేడం నిర్మించారు.తన భర్త జ్ఞాపకార్థంగా సభావేదికను నిర్మించానని, ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల సుల్తానా మేడం , బయాలజీ టీచర్ ఓరుగుంటి నారాయణ , సి ఆర్ పి ఇనయ తుల్లా , ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థినులతో కలసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే వసంత..!!





**కొండపల్లి/జి.కొండూరు:( డిసెంబర్ 05, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాలికోన్నత పాఠశాలలలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం చేసి,పిల్లల ప్రగతి నివేదికలపై ముఖాముఖీగా చర్చించారు.అలాగే విద్యార్థినుల ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు.అనంతరం విద్యార్థినులతో కల్సి మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...విద్యార్థిని,విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం కొలువుదీరాక సర్కారు పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మౌలిక వసతుల కల్పనతో పాటు మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. విద్యార్థులలో లోపాలను సరిదిద్ది అత్యుత్తమ ఫలితాలు సాధించేలా తీర్చి దిద్దడానికి ఈ సమావేశాలు ఉపకరిస్తాయన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సంబంధాలు మెరుగవుతాయన్నారు. విద్యా విషయాలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ పెరిగి విద్యార్థి వికాసానికి దోహదపడుతుందన్నారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ గారు విద్యావ్యవస్థను మరింత ఉన్నతంగా తీర్చిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి మించి సౌకర్యాలు కల్పిస్తున్నారని ఎమ్మెల్యే వసంత తెలిపారు.అలాగే ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని ప్రభుత్వం విద్యాభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తల్లికి వందనం కింద పిల్లలందరికీ రూ.15వేలు చొప్పున అందించినట్లు పేర్కొన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కని వాటిని సాకారం చేసుకోవడానికి కష్టపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎందరో ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని అన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, కార్యదీక్ష, ఓర్పు, సమయస్ఫూర్తి, నైతిక విలువలు, సంస్కారం కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరికీ నిశిత పరిశీలన, సమగ్ర అధ్యయనం అవశ్యమన్నారు. పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటివద్ద కూడా పిల్లలకు మంచి వాతావరణం కల్పించాలని అన్నారు. టీవీలు, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు. ఎక్కడున్నా మంచిని గ్రహించాలని విద్యార్థులకు ఉద్బోధించాలన్నారు.విద్యార్థినులకు వరాల జల్లు, హైస్కూలు అభివృద్ధికి చర్యలు.అలాగే ఆట వస్తువులు, క్రీడా సామాగ్రి కొనుగోలులు తన స్వంత నిధుల నుంచి రూ.2లక్షలకు పైగా వెచ్చించనున్నట్లు ప్రకటించారు. మైలవరంకు చెందిన హారిక అనే క్రికెట్ క్రీడాకారిణికి రూ.25 వేల నగదు ప్రోత్సాహకాన్ని తక్షణమే ఎమ్మెల్యే వసంత అందజేశారు. అలాగే ఈ పాఠశాలలో చదివే అన్ని తరగతుల విద్యార్థినులకు మొదట స్థానాలలో నిలిచి ప్రతిభ చూపిన వారికి రూ.1 లక్ష ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని ప్రకటించిన,పాఠశాల అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధులను, నాయకురాళ్లను భాగస్వామ్యం చేస్తూ కమిటీని నియమించారు. మండల పరిషత్తు నుంచి రూ.7.5 లక్షలు, కొండపల్లి మున్సిపాలిటీ నుంచి రూ.7.5 లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఏ.పి.హెచ్.ఎం.ఈ.ఎల్ నుంచి రూ.8 లక్షలు సి.ఎస్.ఆర్ నిధులు కేటాయిస్తానని వెల్లడించారు. ఈ మొత్తం నిధులతో హైస్కూలులో వంట గది, డైనింగ్ హాల్, పెయింటింగ్, టాయిలెట్స్ ఆధునీకీకరణ, పలు ప్రధాన సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యులకు సూచించారు. పాఠశాల వద్ద బస్సులు నిలిపే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దీనితో విద్యార్థినుల తల్లిదండ్రులు, పిల్లలు హర్షధ్వానాలతో స్వాగతించారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల నుంచి మండల కేంద్రానికి బస్సులు నడిచేలా చూస్తాం..

ఎమ్మెల్యే సురేంద్ర బాబు.
- చెప్పినట్టుగానే ఎస్సార్సీ ట్రస్ట్ ద్వారా 10 కంప్యూటర్ లతో ల్యాబ్ ఏర్పాటు.
- కంప్యూటర్ ల్యాబ్ ను లాంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే.
- కంప్యూటర్ టీచర్ కు ప్రతి నెల వేతనం నేనే అందిస్తా.
- విద్యార్థుల్లో విద్యపట్ల మరింత ఉత్సాహం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం.
- ఈ సమావేశం ఏర్పాటుకు కారకులు మంత్రి నారా లోకేష్ గారికి కృతజ్ఞతలు.
- రాష్ట్రానికి దిశా నిర్దేశం చేస్తూ అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు.
- వంద రోజుల యాక్షన్ ప్లాన్ రేపటి నుంచి ప్రారంభం.
- ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రత్యేక తరగతులు.







**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 5,( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు,సీనియర్ నాయకులతో కలసి పాల్గొనగా కుందుర్పి మండల కేంద్రంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికి బైక్ ర్యాలీతో జూనియర్ కాలేజ్ వరకు చేరుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ నందు జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ జనవరి నెలలో ఇదే కాలేజ్ కి వచ్చినప్పుడు ఒక విద్యార్థి మాకు కంప్యూటర్ ల్యాబ్ కావాలని అడిగారని అందుకే నేడు 10 కంప్యూటర్ లు,వాటికి సంబంధించిన టేబుల్స్,గదికి అవసరమైన ఫ్యాన్లను,విద్యుత్ బల్బులను ఎస్సార్సీ సంస్థ ద్వారా అందించి నేడు ల్యాబ్ ను ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తే వారి భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని,అందుకు అవసరమైన ట్రైనర్ ను నియమించుకుంటే వారికీ ప్రతి నెల వేతనం తానే స్వయంగా సొంత నిధులతో తన వంతుగా అందిస్తానని హామీ ఇచ్చారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాఠశాలకు,కాలేజ్ లకు వచ్చేందుకు బస్సులు సౌకర్యం లేకుండా ఉందని పల్లెటూళ్ళకి బస్సులు రావడం లేదని వాటిని కూడా వచ్చే రెండు నెలల్లో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బస్సులు నడిపేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇ చ్చారు.విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలనే లక్ష్యంతో మన విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ గారు డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, రా ష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశా లలకు దీటుగా బట్టలు,పుస్తకాలు,షూలు అందిస్తూ విద్యను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నారని,పదవ తరగతి వి ద్యార్థుల కోసం వంద రోజుల యాక్షన్ ప్లాన్ రేపటి నుంచే అమలు చేస్తారని,దీని ద్వారా ఉదయం 8.00 గంటల నుం చి సాయంత్రం 5.00 గంటల వరకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఎక్కడా కూడా ఉత్తీర్ణత తగ్గకుండా చూడటమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.విద్యార్థుల్లో విద్య పట్ల మరింత ఉత్సాహం పెంపొందించేందుకు ముఖ్యమంత్రి చం ద్రబాబు నాయుడు గారు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి పాఠశాలలో కూడా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహిస్తూ తల్లిదండ్రులకు కూడా పిల్లలపై మరింత బాధ్యతను పెంచేలా చేశారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.మొన్న జరిగిన మాక్ అసెంబ్లీలో మన కళ్యాణదుర్గం అమ్మాయి ప్రతిపక్ష పార్టీ నాయకుడి హెూదాలో మాట్లాడిన తీరు అద్భుతంగా ఉందని ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీకి ఎందుకు రావాలో రాష్ట్రం మొత్తం చర్చించుకునేలా వ్యవహారించిందన్నారు.అక్కడే కుందుర్పి గ్రామానికి చెందిన ఐశ్వర్య అనే విద్యార్థి తన తల్లిదండ్రులు పడుతున్న బాధలను తెలపడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తహసీల్దార్ ను పిలిపించి వెంటనే వారి పరిస్థితి తెలుసుకుని రేపటి సాయంత్రం లోగా ఇంటి పట్టా అందించాలని లేదంటే కలెక్టర్ తో మాట్లాడి సస్పెండ్ చేయిస్తానని దీటుగా తహశీల్దారు కు ఎమ్మెల్యే తెలుపగా స్పందించిన తహసీల్దార్ ఎమ్మెల్యే కు వివరిస్తూ రేపటిలోగా పొజిషన్ సర్టిఫికెట్ అందిస్తామని అలాగే ఇంటికోసం సచివాలయంలో నమోదు చేయించి దగ్గరుండి వాళ్లకు ఇల్లు ఎలా కట్టించాలో మేము చూసుకుంటామని హామీ ఇచ్చారు.విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే సురేంద్ర బాబు మధ్యాహ్న భోజనం చేస్తూ భోజనం ఎలా ఉందని అదే విధంగా రోజు కూడా ఇలానే ఉంటుందా లేదా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల పట్ల శ్రద్ద చుపటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అంటూ,విద్యార్థుల కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎంతగానో కృషి చేసేందుకే ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే ఈ మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ సందర్భంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది.

## రుద్రంపల్లి పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశం.





**కళ్యాణదుర్గం : డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి ) డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కుందుర్పి మండలం రుద్రంపల్లి గ్రామంలో ప్రభుత్వం పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల కలయిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్.గోపాలప్ప మాట్లాడుతూ మన పాఠశాల అభివృద్ధి చేసుకోవాలని,అదే విధంగా విద్యార్థుల యొక్క ప్రవర్తన మరియు చదువుతున్న విద్యార్థుల గురించి చెప్పగానే పిల్లలకు చదువుపై ఉన్న శ్రద్ధ చూసి వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసారు.మరియు విద్యార్థుల పట్ల వారి ప్రోగ్రెస్ ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరి తల్లిదండ్రులు తెలుసుకోవాలని.ప్రైవేటు పాఠశాలల కన్నా మన గవర్నమెంట్ పాఠశాలల్లోనే మెరుగైన విద్య విద్యార్థులకు అందుతుందని,కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నైపుణ్యత గురించి విద్యార్థుల తల్లిదండ్రులలో ప్రధానోపాధ్యాయులు హెచ్.గోపాలప్ప చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపాలప్ప,శివానందరెడ్డి, జయన్న, రాజగోపాల్,అక్కమ్మ,తేజోవతి,రామాంజినేయులు,బాధపల్లప్ప,దొనస్వామి,మాధుర్య,రాధ,( పసన్న లక్ష్మి, నింగప్ప,పాఠశాల ఛైర్మెన్ కిటికీ నగేష్,మాజీ సర్పంచ్ కె.రామాంజినేయులు,ప్రస్తుత తెలుగుదేశం పార్టీ గ్రామ పంచాయతీ కన్వీనర్ బోయ గంగన్న, పాఠశాల మాజీ చైర్మన్ హనుమంతరాయుడు ( ఉలిగప్ప) కురుబ నాగరాజు,నడిమింటి బొమ్మలింగ,కుమార్ గౌడ్ విద్యార్థులు,ఉపాధ్యాయుల బృందం,పాఠశాల కమిటీ సభ్యులు, మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ డే వేడుకలు

### అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు



**శిరివెళ్ళ:- డిసెంబర్ 5 - ప్రజా జ్యోతి న్యూస్ :** మండల కేంద్రంలోని రుద్రవరం రాస్తా వైపు ఉన్నటువంటి ఏపీ మోడల్ స్కూల్ మరియు కళాశాలలో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ డే సమావేశం వైభవంగా జరిగింది. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇస్రాత్ బేగం అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి మాజీ జెడ్పీటీసీ యామా గుర్రప్ప, ఎంఈఓ 2 నాగార్జున రెడ్డి ఇతర ప్రముఖులు హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభ్యాసంలో నాణ్యత ప్రమాణాలు మెరుగుపరిచడానికి పాఠశాలలో ఉపాధ్యాయులు ఇంటి వద్ద తల్లిదండ్రులు పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏపీ మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మంచి ప్రతిభాపాటవాలు ఉన్నాయని వాటిని వెలికి తీసి ఆణిముత్యాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉపాధ్యాయులపై తల్లిదండ్రులపై ఉందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా శిరివెళ్ళ లోని ఏపీ మోడల్ స్కూల్ ఉన్నదని ఈ స్కూల్లో సీటు లభించడం పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు అదృష్టంగా భావించాలని ప్రిన్సిపల్ ఇష్రాత్ బేగం సూచించారు. అనంతరం నిర్వహించిన క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలలో బాలికలు అత్యుత్తమ నైపుణ్యత చాటారు. సుమారు 300 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్య ఉన్నత శిఖరాలకు చేరుస్తుంది. హెచ్ఎం ఆర్ జానకి





**శిరివెళ్ళ :-డిసెంబర్ 5 : ప్రజా జ్యోతి :-** విద్యార్థి దశలో విలువలతో కూడిన విద్యను అందిస్తే వారిని ఉన్నత శిఖరాల వైపు తీసుకు వెళుతుందని వీరారెడ్డి పల్లె గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యా యురాలు ఆర్ జానకి పిలుపునిచ్చారు. వీరారె డ్డి పల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ లో మెగా పేరెం ట్స్ మరియు టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జానకి మాట్లాడుతూ కృషి పట్టుదలతో కృషి పట్టుదలతో ఉన్నత శిఖరాలే లక్ష్యంగా ఉద్యమ కొలువులే ధ్యేయంగా కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. హై స్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించిన పలు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరిం చారు. ప్రతిభ చాటిన చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు అందించి హెచ్ఎం అభినం దించారు. ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి రాజశేఖర్ యాగంటి ఈశ్వరుడు ప్రభాకర్ లింగమయ్య మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## విద్యతో భవిష్యత్తు నిర్మిద్దాం:ముప్పిడి నాగేశ్వరరెడ్డి



**రెడ్డిగూడెం/జి.కొండూరు:( డిసెంబర్ 05, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** రెడ్డిగూడెం మండలం రంగాపురం గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, గురుకుల పాఠశాల లలో నిర్వహించిన మెగా పిటియమ్ కార్యక్రమాలలో ప్రజా నాయకుడు,ఏం ఎన్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముప్పిడి నాగేశ్వరరెడ్డి మాట్లాడతూ... విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు నాలుగురూ ఒక దిశగా కలిసిపనిచేస్తేనే లక్ష్యాలు సాధ్యమవుతాయన్నారు. అలాగే వీళ్లంతా కలిసి పనిచేస్తే ప్రతి విద్యార్థి భవిష్యత్తు బలపడుతుందన్నారు.అలాగే "గురువులు మీ జీవితంలో రెండో తల్లిదండ్రులు. వారు చూపే మార్గం జీవితాన్ని తీర్చిదిద్దుతుంది. కాబట్టి గురువులకు గౌరవం ఇవ్వండి." అని సూచించారు."పరీక్షల కోసం కాదుభవిష్యత్తు కోసం చదవండి." అని ఆయన ప్రేరేపించారు.విద్య కేవలం పాఠ్యపుస్తకాల బోధనే కాదు పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సంస్కారం, సేవాభావం పెంచడం కూడా గురువుల బాధ్యత. జ్ఞానం ప్రేమతో పంచితేనే విద్యార్థి ఎదుగుతాడు."పిల్లల మీద ఒత్తిడి కాకుండా ఉత్తేజం చూపండన్నారు."వారితో మాట్లాడండి, వారి లక్ష్యాలను అర్థం చేసుకోండి.అలాగే విద్యే మన పిల్లల భవిష్యత్తు. మంచి విద్య ఉన్న చోట సుసంస్కారం, ఆత్మవిశ్వాసం, మరియు అభివృద్ధి ఉంటాయి. మన గ్రామం నుండి మరెంతో మంది ఐఏఎస్ ఐపీఎస్,లు డాక్టర్లు, ఇంజనీర్లు, నాయకులు, వ్యాపారవేత్తలు అవ్వాలని,ఇది మనందరి బాధ్యత." అని ముప్పిడి నాగేశ్వరరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జనవరిలో జరిగే"శుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తేమా" కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం జిల్లా కలెక్టర్ పిలుపు



**డిసెంబర్ 5 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** జనవరి 23, 24, 25 తేదీల్లో జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి "శుభే ఆంధ్రాకే ఖురానోకా దీనీ ఇజ్తేమా" కార్యక్రమాన్ని ప్రణాళిక ప్రకారం ప్రశాంతంగా విజయవంతం చేయడానికి అన్ని రకాల ఏర్పాట్లను పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులకు, ఇజ్తేమా కమిటీ సభ్యులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి కొప్పర్తి పారిశ్రామిక వాడ సమీపంలో 350 ఎకరాల విస్తీర్ణంలో జనవరి 23, 24, 25 తేదీల్లో నిర్వహించనున్న ఇజ్తేమా కార్యక్రమ నిర్వహణా ఏర్పాట్ల పరిశీలన నిమిత్తం ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఇజ్తేమా కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇజ్తేమా నిర్వహణ ఏర్పాట్ల కోసం రూపొందించిన ప్రణాళిక మ్యాపును పరిశీలించారు. రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి అత్యంత ప్రాధాన్యతతో ఈసారి కడప జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్న ఇజ్తేమా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. జనవరి మాసంలో మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని కార్యవర్గ కమిటీ సభ్యులు, అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గారు సూచించారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత

- విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం
- పిల్లలవలస గ్రామంలో మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం
- సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు అన్నారు. పొందూరు మండలం పిల్లలవలస గ్రామంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ,వైఎస్ సర్పంచ్ గురుగుబెల్లి కృష్ణమూర్తి , ఏ.ఎం.సి చైర్మెన్ గురుగుబెల్లి అమ్మాజీ , వావిలపల్లి తిరుమల రావు , ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశమై పాఠశాల ,విద్యార్థుల అభివృద్ధికి చర్చించారు. ఈ సందర్భంగా బుడుమూరు పోలినాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే విద్యార్థుల పురోగతి , పాఠశాల విషయాలపై చర్చించడానికి మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశానికి శ్రీకారం చుట్టారన్నారు.విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దడం లో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు.తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు ఎల్లవేళలా విద్యార్థులను పర్యవేక్షించాలన్నారు.

# యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మానసభ డిసెంబర్ 11న

సిపిఐ 100 సంవత్సరాల వేడుకలు భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో సమాజం మార్పునకు కృషిచేసిన యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మానసభ డిసెంబర్ 11న అనంతపురం నగరంలో లలితకళా పరిషత్తు లొ జరుగుతుంది

పాఠశాల,కళాశాలలోకి విద్యార్థి సంఘాల నాయకులు రావడానికి వీలు లేదన్న.. మంత్రి లోకేష్ ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క పాఠశాల,కళాశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ కు టిడిపి ముఖ్య నాయకులను పార్టీ జెండాల తో పాల్గొనమని చెప్పడం విడ్డూరంగా ఉంది

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ దేవర గుడి జగదీష్




**గుంతకల్లు డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బి.టి పక్కిరప్ప భవనం నందు పత్రిక విలేకరుల సమావేశం నిర్వ హించడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ మాట్లా డుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల వేడుకలను అనంతపురం నగరంలో 11వ తారీఖున లలితకళా పరిషత్తు లో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం లో అమరులైన యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరుగు తుంది. సభలో అనంతపురం జిల్లా వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీల్లో అమరులైన వాళ్లకు ఆత్మీయ సన్మాన సభ ను జయప్రదం చేసి,అదేవిధంగా ఖమ్మం జిల్లాలో 18వ తేదీన జరుగబోయే సిపిఐ100 సంవత్సరాల సభకు దేశవ్యా ప్తంగా ఉన్నటువంటి నాయకు లు,కార్యకర్తలు అందరు కూడా తరలి వస్తున్నారు.అదేవిధం గా అనంతపురం నగరంలో జరగబోయే సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.రాజా,సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జి.ఈశ్వర య్య, తదితరులు పాల్గొంటా రు. జిల్లాలోని ఎనిమిది నియో జకవర్గాల్లో అమరులైన కమ్యూనిస్టు నాయకుల కుటుంబ సభ్యులకు ఆత్మీయ సన్మానం జరుగుతుంది. సిపిఐ అదేవిధంగా గుంతకల్లు పట్టణంలో స్థానిక హనుమాన్ సర్కిల్ వద్ద దేవేంద్రప్ప పెట్రోల్ బంక్ వెనకాల సైడు ప్రభుత్వం యొక్క సర్వేనెంబర్ 410 లో 36 సెంట్లు స్థలంను కబ్జా చేయడం జరిగింది. ఇంత అధికారం గా కబ్జా చేస్తా ఉంటే, మన రెవెన్యూ అధికారులు నిద్రపోతున్నారా? కనీసం ప్రభుత్వ భూములు ను కాపాడే దిశలో కూడా లేరా? అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో,కళాశాలలో విద్యార్థి సంఘాలు కానీ,ఇతర రాజకీయ పార్టీల జెండాలు కానీ బ్యానర్స్ కానీ లోపలికి ప్రవేశాన్ని చేయొద్దని జివో ఇచ్చిన మంత్రి లోకేష్. ఈరోజు ఆ జీవోను చెత్తకుప్పల్లో పడేసి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలో, కళాశాలలో జరగనున్న మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాల్లో ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులను కార్యకర్తలను పార్టీల జెండాలతో హాజరు కమ్మని పిలిపివ్వడం వారి ద్వంద విధానానికి నిదర్శన మని జగదీష్ పేర్కొన్నారు. అధికారిక కార్యక్రమాలలో తమ పార్టీ కార్యకర్తలను పాల్గొనమని చెప్పడం పార్టీ, ప్రభుత్వ, కార్యకలాపాలకు తేడా లేకుండా చేయడమే ఎందుకు నిదర్శనం అన్నారు. పాఠశాల అకాడమిక్ కార్యక లాపాలను అధికార పార్టీ రాజకీయ ప్రచారానికి వినియో గించుకోవడం సరైనది కాదు. విద్యా కమిటీలు,తల్లితండ్రు లు విద్యార్థి,ఉపాధ్యాయ సంఘాలను మాత్రమే వీటికి అనుమతించాలన్నారు.బయ ట వ్యక్తులు విద్యార్థి సంఘాలు విద్యాసంస్థలలోకి ప్రవేశించార ని ఒక పక్కన జీవో ఇచ్చి మరో పక్కన తమ పార్టీ కార్యకర్తల ను మాత్రం విద్యాసంస్థలలోకి జరిగే సమావేశాలలో పాల్గొన మని చెప్పడం ప్రభుత్వ ద్వంద వైకరిని ప్రదర్శిస్తుందన్నారు. విద్యాసంస్థలలో బయట వ్యక్తులని పేరుతో విద్యార్థి సంఘాలను నిషేధిస్తూ జారీ చేయడానికి రాష్ట్రంలో విద్యార్థి సంఘాలు ప్రజాతంత్ర వాదులు మేధావులు అందరూ నిరసిం చిన ప్రభుత్వం తన మొండి వైఖరి కొనసాగిస్తున్నది మరోప క్క తమ పార్టీ కార్యకర్తలను మాత్రం విద్యాసంస్థలలోకి వెళ్ళండి అని ప్రకటించడం సరైనది కాదు ప్రజాస్వామ్య తంగా విద్యాసంస్థలలో ప్రవేశా నికి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం ఇప్పటికైనా ఆ సర్కులర్ను ఉపసంహరిం చుకోవాలి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.గోవింద్ సిపిఐ,రాష్ట్రసమితి సభ్యులు వి.జాన్సన్ బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్య లు ఎం.వీరభద్ర స్వామి ఏఐటీయూసీ జిల్లా నాయకు లు బి.మహేష్,సిపిఐ పట్టణ కార్యదర్శి సాకే. గోపీనాథ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి.గౌస్, సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్,సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి వై.రామాం జనేయులు, ప్రజాసంఘాల నాయకులు సిపిఐ రాష్ట్ర జనసేవ దళ్ ఇన్స్పెక్టర్ కె.మురళి ఏఐటీయూసీ మండ ల కార్యదర్శి కె.ఈశ్వరయ్య సిపిఐ పట్టణ కమిటీ మెంబర్ దాసరి శీన, ఏఐఎస్ఎఫ్ నియో జకవర్గ అధ్యక్షులు వి.వినోద్, సిపిఐ రూరల్ కమిటీ మెంబర్ ఎస్.ఉమ్మర్ భాష,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసమే సమావేశం

చెన్నారెడ్డి గారి జనార్దన్ రెడ్డి




**శిరివెళ్ళ :- డిసెంబర్ 5 - ప్రజా జ్యోతి-** తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల ఉజ్వల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశం నిర్వహించినట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చెరువు నీటి సంఘం అధ్యక్షులు చెన్నారెడ్డి గారి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని గంగవరం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరెంట్స్ మరియు ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా ముఖ్యఅతిథిగా చెన్నారెడ్డి గారి జనార్దన్ రెడ్డి హాజరయ్యారు. గంగవరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగుతున్నదని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని అన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు స్వేచ్ఛను ఇస్తే ప్రతిభాపాటవాలను వెలికి తీసి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని జనార్దన్ రెడ్డి సూచించారు..మొక్కై వంగనిది మానై వంగునా అన్న సామెతలో భాగంగా ప్రాథమిక విద్యా స్థాయిలోనే విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోధించాలన్నారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలన్నారు, ప్రభుత్వం అందిస్తున్న విద్యా ఉద్యోగ అవకాశాలు వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ఆత్మీయ కలయిక ఎంతో ఉపయోగపడుతుందని విద్యా ప్రణాళికతో పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యార్థి దశలోనే పలు రంగాల పట్ల అవగాహన పెంచుకొని మంచి పౌరులుగా ఎదగాలని చెన్నారెడ్డి గారి జనార్దన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో హెచ్ ఎం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు ప్రముఖులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే వసంత..!!!

## ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ అమలు...!!!







**విజయవాడ/జి .కొండూరు:( డిసెంబర్ 05, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్... శుక్రవారం విజయవాడ రూరల్ మండలంలోని రాయనపాడు గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత 24 నుండి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి సొమ్ము జమయ్యేలా కూటమి సర్కారు చర్యలు తీసుకుందని తెలిపారు. అలాగే అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని,ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవను అమలు చేసినట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.అలాగే రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని...రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన గోతాలు సిద్ధం చేశారన్నారు. తేమ శాతం నిర్ధారించే యంత్రాలు, రవాణా సదుపాయాల విషయంలో ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్లు ఎమ్మెల్యే వసంత వెల్లడించారు.అలాగే రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవడానికి "7337 359375" వాట్సాప్ నంబర్‌కు "హాయ్" అనే సందేశం పంపి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కూడా కల్పించారని, సరైన నాణ్యతా ప్రమాణాలను అనుసరించి ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చి, మద్దతు ధరలు పొందాలని ఎమ్మెల్యే వసంత రైతులకు సూచించారు. రైతులకు మద్దతు ధరలు దక్కేలా కొనుగోళ్లు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్-టీచర్స్ డే సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి స్కూళ్ల సందర్శన

**తాళ్లపూడి,డిసెంబర్ 5, ప్రజాజ్యోతి న్యూస్ :** మెగా పేరెంట్-టీచర్స్ డే సందర్భంగా తూర్పుగోదావరి కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం తాళ్లపూడి మండలంలోని అన్నదేవరపేట ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూల్, అన్నదేవరపేట ప్రభుత్వ హై స్కూల్, వేగేశ్వరపురం ప్రభుత్వ హై స్కూల్ ను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదుల్లో విద్యార్థులతో, తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి వారి అభిప్రా యాలు తెలుసుకున్నారు.కలెక్టర్ కీర్తి చేకూరి విద్యార్థుల తో మాట్లాడు తూ రోజుకు కనీసం 6 గంటలు నిద్ర తప్పనిసరి అని అన్నారు .చదువులో ఒత్తిడి కాకుండా ఆసక్తి పెంచుకుని వెనుక బడిన సబ్జెక్ట్స్‌కు రీమెడియల్ క్లాసులకు తప్పక హాజరు అవ్వాల న్నారు.అర్థం కాని సబ్జెక్టు ఉంటే శిక్షకులను అడగడంలో సంకోచించు కూడదన్నారు. ప్రతి పిల్లలో సృజనాత్మక ప్రతిభ ఉంటుందని దాన్ని వెలికి తీసే బాధ్యత తల్లితండ్రులు, ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు.విద్యార్థుల హాజరు, శైలి, పిల్లల అభ్యాస ప్రక్రియ పై తల్లిదండ్రులు ప్రతిరోజూ పర్యవేక్షించాలి అన్నారు.ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన బోధన వలన ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ఈ పాఠశాలలపైనే ప్రజల విశ్వాసం పెరుగుతోందని, ఇందుకు ఈ పాఠశాలలే ప్రత్యక్ష నిదర్శనం అంటూ అభినందించారు. ఈ సందర్భంగా విలేఖరులతో కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం వలన సానుకూల దృక్పథంతో ప్రయోజనకర చర్చలు జరిపినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. సుమారు రెండు గంటల పాటు సానుకూల వాతావరణంలో ప్రొడక్టివ్ డిస్కషన్ జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఒకే రోజున 1,570 స్కూళ్లలో ఎంపీటీఎం నిర్వహించి ఎ 2.37 లక్షల విద్యార్థులు, తల్లిదండ్రులతో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యక్షంగా పాల్గొన్నారన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి క్లుప్త సందేశం "పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల ఉపాధ్యాయులు - తల్లిదండ్రులు - ప్రభుత్వం భాగస్వాములుగా కలిసి కృషి చేయాలనే ప్రభుత్వ లక్ష్యం కు ఈనాటి సమావేశం సానుకూల స్పందన లభించిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తి తో తూర్పుగోదావరి విద్యా రంగాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలుపుదాం." అని పిలుపు ఇచ్చారు. ఈ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం లో ఎస్ ఎస్ ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్. సుభాషిణి,ఎమ్ఇఓ నెహ్రూ,ప్రధానోపాధ్యాయులు రాధిక, బాలమణి, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు



# భక్తాంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి ,డిసెంబర్ 5 ,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో భక్తాంజనేయ స్వామి వారి ఆలయంలో 24వ హనుమద్ర్వత మహోత్సవలో భాగంగ మూడవ రోజు సుదర్శన హెూమానికి కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి. వెంకటేశ్వరరావు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అల్లూరి విక్రమాదిత్య , ముళ్లపూడి రామచంద్రం, కూచిపూడి గణపతి కృష్ణ , నాయుడు హనుమంతరావు,కొప్పాక కోట్నీస్, కందుల నాగు, ఆర్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ రవికుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సొలస విశ్వనాథం, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# శ్రీ గాయత్రి డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం

**డిసెంబర్ 6 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** మేరా యువ భారత్ నెల్లూరు మరియు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో కందుకూరులోని శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కాలేజీలో అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ పోలిశెట్టి గీతా శ్రీనివాసరావు,ఆర్. వెంకటేశ్వర్లు(రిటైర్డ్ హెచ్ఎం), శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు,సభ్యులు,కోట వెంకటేశ్వర్లు,కొత్త నరేంద్ర కుమార్ గార్లు హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ. మహేంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సేవాభావం కలిగిఉండాలని,సమాజానికి నిస్వార్థంగా సేవ చేసే స్వచ్ఛంద సేవకులను గౌరవించడం ఈరోజు ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మనం చేసే సేవ చిన్నదా లేక పెద్దదా అనేది ముఖ్యం కాదు సమాజం మార్పు కోసం చేసే ప్రతి చిన్న సహాయం కూడా ఎంతో విలువైనదని అన్నారు.మరియు ఈ కార్యక్రమం గురించి రవ్వా శ్రీనివాసులు, ఆర్. వెంకటేశ్వర్లు,పి.గీతా శ్రీనివాసరావు,కోట వెంకటేశ్వర్లు గార్లు మాట్లాడుతూ ఎవరైతే తమ సొంత లాభం చూసు కో కుండా ఇతరుల కోసం లే దా సమాజం కోసం తమ సమయాన్ని మరియు శక్తిని వెచ్చించి సేవ చేసే వాళ్లే స్వచ్ఛంద సేవకులు అని, మీరు కూడా ఏదో ఒక రూపంలో సమా జానికి సేవ చేయాలని కో రుకుంటూ ప్రపంచ స్వచ్ఛంద దినో త్స వం శుభా కాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం అంతర్జాతీయ స్వచ్ఛంద దినోత్స వం గు రించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, నిర్వ హించి విజేతలకు ప్రముఖు ల చేతుల మీదుగా బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సి బ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అంతా మా ఇష్టం

## చెప్పేవి గొప్పలు చేసేవి సూన్యం

## అర్హత కోల్పోయిన చైర్మన్ ను కొనసాగింపు

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,డిసెంబర్ 5 :**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వాటిలో పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులచే ఒక కమిటీ ఏర్పరిచి వారిలోనే ఒకరిని చైర్మన్ గా ఎన్నుకొని మిగిలిన వారు సభ్యులుగా ఉంటూ పాఠశాల అభివృద్ధి కొరకు ఉపాధ్యాయుల సమక్షంలో పని చేయాలి.ఈ (ఎస్ ఎమ్ సి)పాటశాల అభివృద్ధి కమిటీ అనేది రెండు సంవత్సరాలకు ఒక సారి ఎన్నిక జరుగుతుంది.చైర్మన్ గానీ,సభ్యులు గానీ పదవీకాలం ముగియాలంటే రెండు సంవత్సరాలు పూర్తి కావాలి.లేదా చైర్మన్ గానీ, సభ్యుల యొక్క పిల్లలు పాఠశాలను విడిచిన పిదప పదవి కోల్పోతారు.తద్వార వెంటనే ఉపాధ్యాయులు గుర్తించి ఉన్న సభ్యులచే కొత్త చైర్మన్ ను,వైస్ చైర్మన్ ఎన్నుకోవాలి.కానీ,మండలంలోని సీతారామనగరం ఎం పీ యూ పీ ఎస్ పాఠశాల నందు నిబంధనలను తుంగలో తొక్కారు.అర్హత కోల్పోయిన చైర్మన్ ను,చైర్మన్ గా చూపిస్తూ,ఎస్ పీ డి ఆదేశాలను పక్కన పెట్టారు.ఎవరు చూస్తారులే అనే ధీమాలో ఉన్నారు.ఈ పాఠశాల నందు 2024 లో ఎస్ ఎమ్ సి కమిటీ ఏర్పాటు చేశారు.ఒక సంవత్సర కాలం తర్వాత చైర్మన్,వైస్ చైర్మన్ యొక్క పిల్లలు 2025 జులై న పాఠశాలను విడవటం జరిగింది.పిల్లలు లేని కారణంగా ఆటోమేటిక్ గా పదవిని కోల్పోతారు.కానీ మేధావి తెలివి తేటలు ఉపయోగించి పాత వ్యక్తి నే చైర్మన్ గా చూపిస్తూ వస్తున్నారు.చైర్మన్,వైస్ చైర్మన్ ఖాళీ అయిన పాఠశాలలో వెంటనే భర్తీ చేయాలని సంబంధిత విద్యాశాఖ ఎస్ పీ డి,ది.2025/11/13న ఆదేశాలు జారీ చేశారు.ఎస్ పీ డి అయితే మాకేంటి అనుకున్నారేమో గానీ,చైర్మన్ ఎన్నిక మాత్రం జరపలేదు.ఇక ఈ పాఠశాలనే మండల విద్యాశాఖ అధికారి కుడా ఎక్కువగా విజిట్ చేస్తూ ఉంటారు.మరి ఈ విషయాన్ని ఎలా గుర్తించ లేదో,అంతా నేను ఉన్నాను అనా,లేక నా వెనుక మీరు ఉన్నారుగా అనా ఏంటో గానీ ఎస్ పీ డి ఆదేశాలను మాత్రం పట్టించుకోలేదంటే ధీమా ఏ రేంజ్ లో ఉందొ అర్థ మవుతుంది.

# గుమ్మకోట గురుకుల పాఠశాల ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు

## విద్యార్థులు మంచి మార్గంలో నడవాలని పిలుపు.

**అనంతగిరి మండలం. డిసెంబర్ 5. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆత్మీయ సమావేశం ఎంతో ముఖ్యమైనది ఇటువంటి సమావేశాలు ప్రభుత్వం ఏర్పాటు చేయడం విద్యార్థిని .విద్యార్థులు .తల్లిదండ్రులు .ఉపాధ్యాయులు స్థానిక ప్రజాప్రతినిధులు ఓకే చోట కలిసి అనేక విషయాలు సంభాషించడం మరపురాని రోజు పేరెంట్స్ డే. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గుమ్మకోట గ్రామపంచాయతీ పరిధి గుమ్మకోట గ్రామంలో గల గుమ్మకోట గురుకుల పాఠశాల లో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మెగా పేరెంట్స్ డే కార్యక్రమం ఎంతో అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మజ్జి భీమరాజు. ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు. తల్లిదండ్రులు ను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులుగా ఎదగాలంటే తల్లిదండ్రులు పిల్లలకు మంచి సలహాలు సూచనలు ఇవ్వాలని అప్పుడే పిల్లలు క్రమశిక్షణతో మెలిగి విద్యాబుద్ధులు నేర్చుకుని సమాజంలో ఎదుగుతారని ఉపాధ్యక్షుడు భీమరాజు తల్లిదండ్రులకు సూచించారు . అదేవిధంగా గుమ్మ కోట గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నారని ఉపాధ్యాయులను గౌరవించి నడిచిన నాడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ విషయం ప్రతి ఒక్క విద్యార్థి గమనించాలనిఆయనఉపాధ్యా య. తల్లిదండ్రుల సమా వే శంలో కోరారు. గురుకుల పా ఠశాల లో పనిచేస్తున్న టువం టి ప్రిన్సిపాల్ .వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ సిబ్బంది మా గ్రామ పాఠశాలకు దొరకడం ఎంతో సంతోషకరమైన విష యమని గతంలో పాఠశాలలో కొంత ఇబ్బందికర వాతావర ణంఉ దేదని కానీ నేడు ఉపా ధ్యాయు ల సహకారంతో పాఠ శాల వాతావరణ మారిపో యిందని తల్లిదండ్రుల సమావే శానికి ఆహ్వానించిన ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ కి ఉపాధ్యా యుల కు భీమరాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి తెలు గుదేశం పార్టీ నాయకులు మజ్జి భీమరాజు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు. మండల క్లస్టర్ ఇంచార్జ్ బిడ్డ మహేష్. గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షుడు సన్నీ బాబు .గ్రామపంచాయతీ కమిటీ ప్రధాన కార్యదర్శి బంటు చిన్నారావు. విద్యా కమిటీ చైర్మన్సూరావెంకటేష్. మాజీ ఎంపీటీసీ కొండమ్మ. ప్రిన్సిపాల్. వైస్ప్రిన్సిపాల్ఉపాధ్యాయసిబ్బందితల్లిదండ్రులుహాజరయ్యారు





# అగ్నిమాపక నూతన భవన కేంద్రానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని.

## అగ్నిమాపక భవనం నిర్మాణం,40 ఏళ్ల కల.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 2.25 కోట్లతో నూతన భవన నిర్మాణం.







**కళ్యాణదుర్గం : డిసెంబర్ 5,( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి.:** కళ్యాణదుర్గం పట్టణంలో గత 40 ఏళ్లుగా స్వంత భవనానికి నోచుకోని అగ్నిమాపక కేంద్రానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతో రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 2.25 కోట్ల రూపాయలతో ఏర్పాటు కాబోతోంది.నేడు కంబదూరు రోడ్డులోని కృషి విజ్ఞాన కేంద్రం సమీపంలో 60 సెంట్ల స్థలంలో 2.25 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అగ్నిమాపక భవన నిర్మాణానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు,అగ్నిమాపక శాఖ అధికారులు,టీడీపీ సీనియర్ నాయకులతో కలసి శుక్రవారం భూమిపూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బందికి స్వంత భవనం లేకపోవడంతో సిబ్బంది కూర్చోవడానికి కూడా ఇబ్బందిగా ఉందని ఇదే విషయాన్ని రాష్ట్ర హెూమ్ మంత్రి అనితగారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అనుమతులు మంజూరు చేశారని,దాంతో పాటు నూతన అగ్నిమాపక పరికరాలు కూడా ప్రస్తుతం అందుబాటులోకి తీసుకు వచ్చారని,భవనాన్ని 18 నెలల్లో పూర్తి చేసి వారికీ అందుబాటులోకి తీసుకురా నున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

# రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు గుర్తింపుకార్డులు ఇప్పించేందుకు కృషి

## రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**చేజర్ల, డిసెంబర్ 5 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ గుర్తింపుకార్డులు (ఐడి కార్డులు) ఇప్పించే విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాలలో జరుగుతున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను విద్యార్థులు, తల్లిదండ్రులు వివరించారు. తమకు ప్రభుత్వం అన్నివిధాల తోడ్పాడునిస్తుందని, అయితే తమకు ఒక గుర్తింపు కార్డు ఉంటే బాగుంటుందనే అభిప్రాయాన్ని ఒక విద్యార్థిని వ్యక్తం చేసింది. ఇందుకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందిస్తూ, విద్యార్థిని మంచి సూచన చేసిందని, ఐడి కార్డులు లేవనే విషయం విద్యార్థిని ప్రస్తావన చేయడం పట్ల ఆమెను అభినందించారు. కార్పొరే టుకు దీటుగా ప్రభుత్వం విద్యార్థులకు వసతి సౌకర్యాలు కల్పిందన్న మంత్రి, గుర్తింపు కార్డులు ఇచ్చే విషయం కూడా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి ఇప్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.



## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0 కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ



**డిసెంబర్ 6 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):**విద్యార్థి స్థితిగతులను చర్చించుకొని, తద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తల్లితండ్రులు ఉపాధ్యాయుల సమావేశాలు దోహదపడతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.శుక్రవారం ప్రభుత్వ పాఠశలల్లో నిర్వహించిన ఉపాధ్యాయులు – తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ( మెగా పి టి యం 3.0 ) లో భాగంగా నగరంలోని యం ఎస్ యం ఉన్నత పాఠశాల, ఆర్ ఎస్ ఆర్ హైస్కూల్, మూలపేట బాలికల పాఠశాల, వి ఆర్ పాఠశాలల్లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. వి ఆర్ పాఠశాల లో చిన్నారులతో కలసిపోయి వారితో నేలపై కూర్చుని మంత్రి భోజనం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడోసారి మెగా పేరెంట్ టీచర్ మీటెంగ్ నిర్వహించుకొంటున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 61,000 విద్యా సంస్థల్లో, 74,96,228 మంది విద్యార్థులు, 3,32,770 మంది ఉపాధ్యాయులు,1,49,92,456 తల్లితండ్రులు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నారని వివరించారు. నెల్లూరు లోని నాలుగు స్కూల్స్ లో మెగా పీటీఎం లో పాల్గొనడం, విఆర్సీలో పిల్లలతో కలిసి మధ్యాహ్నభోజనం చేయడం సంతోషంగా ఉందన్నారు. నెల్లూరు నగరంలోని 15 ఉన్నత పాఠశాలల్లో త్వరలోనే ఫౌండేషన్ కోర్సు ప్రారంభిస్తున్నామన్నారు. అలాగే దాతల సహకారంతో నగరంలోని అన్ని పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో వచ్చే విద్యాసంవత్సరానికి పూర్తి చేస్తామన్నారు. పేదరికాన్ని జయించాలంటే చదువు ఒకటే మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు .

## పిల్లలకు మీరు అందించే గొప్ప ఆస్తి చదువే..

## ఏపీ స్టేట్ డైరెక్టర్ నీలాస్వామి

### గుండిగానిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశం.



**కళ్యాణదుర్గం బీ డిసెంబర్ 5,( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** ఈ రోజున కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాల మేరకు బ్రహ్మసముద్రం మండలం గుండిగానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ నీలాస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీలాస్వామి మాట్లాడుతూ పిల్లలకు బంగారం కానీ ఆస్తులు కానీ బిల్డింగులు కొని ఇవ్వాల్సిన అవసరం లేదు వాళ్లకు కేవలం ఒక విద్య మాత్రం అందిస్తే చాలు అని సూచించారు.విద్యా అనేది ఉంటే ఏదైనా సాధించొచ్చు అని తెలిపారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి తెలుసుకోగా,గతానికంటే చాలా బాగుందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,ఐటిడిపి మండల అధ్యక్షుడు బజ్జన్నగౌడ,డీలర్ కేశవర్ధన్ గౌడ, సీనియర్ నాయకులు రామచంద్రప్ప,మాజీ సర్పంచ్ రామాంజనేయులు,స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి రవీంద్ర,పాఠశాల విద్య కమిటీ నెంబర్లు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## నెల్లూరు లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు కూల్చివేత



**డిసెంబర్ 6 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :**నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో రోడ్డు ఆక్రమణల తొలగింపు చర్యలను శుక్రవారం చేపట్టారు.స్థానిక 54 వ డివిజన్ జనార్దన్ రెడ్డి కాలనీ, బృందావనం, ఎస్ 2 సినిమా హాల్స్ రోడ్డు ప్రాంతాల్లో డ్రైను కాలువలు, రోడ్లను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను జె.సి.బి యంత్రాల సహాయంతో పూర్తిగా తొలగించారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ రఘునాథరావు,ఏ.సి.పి వేణు, టి.పి.బి.ఓ సురేంద్ర, వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు కృష్ణ, నిసార్, వాణి, చైన్ మెన్ లు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ డబ్బులు పడని వారు ఈ నెల 7న గ్యాస్ ఏజెన్సీలను కలవండి: తాసిల్దార్ రమాదేవి

**గుంతకల్లు డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణ ప్రజలకు ఉచిత గ్యాస్ డబ్బులు పడని వారి ఎవరైనా ఉంటే అలాంటి వారు డిసెంబర్ 7 ఆదివారం నాడు 10 గంటలకు ఆర్ అండ్ బి బంగ్లా నందు అన్ని గ్యాస్ ఏజెన్సీలవారితో సమావేశం ఏర్పాటు చేయడం జరుగు తుంది. ఎవరికైతే గ్యాస్ డబ్బులు పడని వారు ఉన్న యెడల అలాంటి వారికి ఎందుకు డబ్బులు పడడం లేదని తెలుపుతారని, కావున ఉచిత గ్యాస్ డబ్బులు పడని వారు రేషన్ కార్డు,ఆధార్ కార్డు,గ్యాస్ బుక్, వీటికి లింక్ అయినా ఫోను తీసుకుని వస్తే గ్యాస్ ఏజెన్సీవారు పరిశీలించి సమస్యను తెలియజేస్తారని తహసీల్దార్ రమాదేవి శుక్రవారం పత్రికాల ద్వారా ప్రజలకు తెలియజేశారు.

# విద్యార్థుల ఉన్నత భవిష్యత్ కు గ్రాడ్యుయేషన్ పునాది

- ప్రణాళికతో కూడిన విద్యాభ్యాసమే ఉన్నత స్థానాలు అధిరోహించేందుకు సోపానాలు

- అంబేద్కర్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె.ఆర్. రజిని

- కాలానుగుణంగా విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి

- ఉద్యోగావకాశాలు సాధించడానికి నైపుణ్యతను పెంపొందించుకోవడం అత్యవసరం

- ఎన్. ఏ.సి.ఎల్ జనరల్ మేనేజర్ కె శ్యామ్ ప్రసాద్





**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**విద్యార్థుల ఉన్నత భవిష్యత్ కు గ్రాడ్యుయేషన్ పునాది అని , ప్రణాళిక బద్ధంగా చదువుకున్నప్పుడే, ఉన్నత స్థాయి కొలువులు దక్కించుకోవడం సాధ్యమవుతుందని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె.ఆర్ రజిని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ మధుసూదన్ రావు అధ్యక్షతన నిర్వహించిన కాలేజ్ డే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ భావనలు, సామాజిక దృక్పథం, వినయ విధేయతలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావటం సాధ్యపడుతుందన్నారు. విద్యార్థి జీవితంలో గ్రాడ్యుయేషన్ కీలక దశ అన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు, కొలువులు సాధనలో ముందుండాలంటే, ప్రణాళిక బద్ధమైన లక్ష్యసాధనను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఎన్ఎసిఎల్ జనరల్ మేనేజర్ కె.శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తన జీవిత ఉన్నతి కలలుకనే రోజులుగా గ్రాడ్యుయేషన్ ను భావించాలన్నారు. ప్రభుత్వ లేదా కార్పొరేట్ లేదా ప్రైవేట్ దేనిలో కొలువు దక్కించుకోవాలన్నా, ప్రస్తుత రోజుల్లో గ్రాడ్యుయేషన్ కనీస విద్యార్హతగా ఉందన్నారు. ఇదే సమయంలో స్కిల్స్ సాధనలో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు..స్థానిక సి హెచ్ సి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. సుజాత మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువు పూర్తయిన విద్యార్థులు, గ్రాడ్యుయేషన్ లో ప్రవేశంతో ఒక బాధ్యత ఏర్పడుతుందన్నారు.పలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పూర్వ విద్యార్థులు ఉన్నత కొలువుల్లో స్థిరపడ్డారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని, ఒక నిర్దిష్ట లక్ష్యంతో మంచి కొలువులు సాధనకు విద్యార్థులు ముందుండాలని పిలుపునిచ్చారు .కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ మధుసూదన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక దృక్పథంతో పాటు సేవా గుణాన్ని కలిగి ఉండాలన్నారు. పోటీ పరీక్షల సాధనలో డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండి, నిర్దిష్ట లక్ష్యంతో ప్రణాళిక బద్ధంగా చదవాల్సిన అవసరం ఉందన్నారు.గ్రాడ్యుయేషన్ ను మూడేళ్లలో పూర్తిచేసుకుని, జీవితానికి బంగారు బాటలు ఏర్పరుచుకోవాలని కోరారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.ఇందిర మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాసంస్థల్లో శాస్త్రీయ బద్ధమైన బోధనతోపాటు సులభతరమైన అభ్యసన సాధ్యపడుతుందన్నారు. గ్రాడ్యుయేషన్ లో నచ్చిన సబ్జెక్టుతో ప్రవేశం పొందిన విద్యార్థులు, విషయం సలపై పూర్తిస్థాయిలో పట్టు సాధించాలన్నారు. దీనివలన డిగ్రీ అనంతరం, జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీటు సాధించటం సులభతరం అవుతుందన్నారు. నిర్దిష్ట లక్ష్యంతో, ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి ని గజమాలతో సన్మానించిన కొంగనపల్లి వైసిపి నాయకులు



**గుంతకల్లు డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి ని, వారి కూతురు వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డిని శుక్రవారం కొంగనపల్లి వైసిపి నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించిన కోటి సంతకాలు పేపర్లను అందజే స్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నవంబర్ 29వ తారీకు జన్మదిన సందర్భంగా వైవిఆర్ అందుబాటులో లేకపోవడంతో శుక్రవారం గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాం క్షలు తెలియజేయడం జరిగినదని గుంతకల్లు మండలం రూరల్ కొంగనపల్లి గ్రామపంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు పెద్దనేని రంగనాయకులు, సర్పంచ్ నాగార్జున,మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ సురేంద్ర, మాజీ సచివాలయం కన్వీనర్ పి. రంగయ్య,కురువ శ్రీనివాసులు, పి.రాజు,పెదసాని భీమలింగా, పటేల్ మోహన్ రెడ్డి,కోడిగుడ్ల లింగమయ్య, వాలంటరీ మస్తాన్ వలి,వాలంటరీ గణేష్, పి రాజశేఖర్,పి.చిన్న రవి, జొన్నగిరి చిరంజీవి, పి.సంతో ష్, పి.రామ్ చరణ్ పాల్గొన్నారు.

## లబ్ధిదారుని కుటుంబానికి భీమా చెక్కు అందజేత.

### వార్షికంగా కేవలం రూ.436 మరియు రూ.20 చెల్లించి 4 లక్షల వరకు భీమా రక్షణ పొందవచ్చు.

### బ్యాంక్ మేనేజర్ దుర్గారావు




**పోడూరు, డిసెంబర్ 5,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** వార్షికంగా కేవలం రూ.436 మరియు రూ.20 చెల్లించి 4 లక్షల వరకు భీమా రక్షణ పొందవచ్చునని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం మండలం మినిమించిలిపాడు గ్రామానికి చెందిన ముక్కే రామకృష్ణ ఇండియా బ్యాంక్ పోడూరు శాఖా నందు ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకంలో చేరి సంవత్సరానికి 436 ప్రీమియంలు చెల్లిస్తూ వచ్చారు. ఆయన అనారోగ్యంతో ఇటీవల మరణించగా, రామకృష్ణ భార్య భీమా క్లెయిమ్ చేసుకోగా, మంజూరైన 2 లక్షల భీమా మొత్తం శుక్రవారం గ్రామ ప్రెసిడెంట్ రామనా వీర్రాజు, గ్రామ ప్రముఖులు నెక్కంటి సత్యనారాయణ చేతుల మీదుగా శుక్రవారం భీమా మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ముక్కే యేసుబాబు మాట్లాడుతూ,బ్యాంక్ మేనేజర్ చేస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమైనవని కొనియాడారు.గ్రామ ప్రజలందరినీ కేంద్ర ప్రభుత్వ భీమా పథకాల్లో చేర్పించడానికి కృషి చేస్తాం అని ఆయన తెలిపారు.బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు మాట్లాడుతూ,వార్షికంగా కేవలం రూ.436 మరియు రూ.20 చెల్లించి 4 లక్షల వరకు భీమా రక్షణ పొందవచ్చునన్నారు. గత ఒక సంవత్సరం కాలంలో 12 మంది లబ్ధిదారులకు మొత్తం 24 లక్షల భీమా సొమ్ము అందించాం అనిఆయన వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు బొల్లా నాగేశ్వరరావు, ఉండ్రు లింగమూర్తి, బుక్ కీపర్ వెంకటలక్ష్మి, బ్యాంక్ ఖాతాదారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ఎన్ వి పిజియోథెరపీ హాస్పిటల్ ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్, సిఐ, ఎస్సై

**బద్వేలు డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి న్యూస్) :** నెల్లూరు రోడ్డు లో నూతనంగ యన్,వి ఫిజియోథెరపీ అండ్ రిహాబ్లిటేషన్ క్లినిక్ సెంటర్ ను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వాకమళ్ల వెంకట నరసింహారెడ్డి, అర్బన్ సీఐ లింగప్ప, అర్బన్ ఎస్సై సత్యనారాయణ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన పలువురు అధికారులకు ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ యం, చంద్రశేఖర్ సాధర్వంగా ఆహ్వానం పలికి శాలవా పూలమాలతో సత్కరించి వారికి ఘన స్వాగతం పలికారు, అనంతరం పలువురు అధికారులు ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలు చేపట్టి అనంతరం ఫిజియోథెరపీ ఆస్పత్రిలో పలు రకాల పరికరాలను వారి చేతుల మీదుగా ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ప్రజలకు అవసరమైన వైద్య చికిత్స నిర్వహించేందుకు ఫిజియోతెరపిస్ట్ బద్వేల్ పట్టణంలో మరొకరు డాక్టర్ ప్రజలకు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు, గతంలో అన్ని రకాల వ్యాధులకు సంబంధించి ఫిజియోథెరపీ లో పరికరాలు అందుబాటులో కొన్ని లేవని ప్రస్తుతం నెల్లూరు రోడ్డులోని నూతనంగా ప్రారంభోత్సవమైన ఫిజియోథెరపీ హాస్పిటల్లో అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన ఫిజియోథెరపీ పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం సంతోష కరమన్నారు, గతంలో కొన్ని కొన్ని పెద్ద సమస్యలకు ఫిజియోథెరపీ చేపించుకోవాలంటే నెల్లూరు, కడప లాంటి నగరాలకు



వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అవసరమైన న్యూరో, ఆర్తో పాటు అన్ని భాగాలకు సంబంధించిన పరికరాలను డాక్టర్ చంద్రశేఖర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు, పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారికి నాణ్యమైన వైద్యం అందించే విధంగా సహకరించాలని వారు సూచించారు, అనంతరం గోపవరం ఎమ్మార్వో త్రిబువన్ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్, గోపవరం మండలాల ప్రాంతంలో అనేకమంది నిరుపేద ప్రజలు ఉన్నారని పేద ప్రజలకు మెరుగైన ఫిజియోథెరపీ వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలన్నారు, హాస్పిటల్ ప్రారంభోత్సవంలో డిప్యూటీ తాసిల్దార్ సత్య, దివ్య హాస్పిటల్ డాక్టర్ క్రాంతికుమార్, ప్రసాద్ దంత వైద్యశాల నిపుణులు డాక్టర్ ప్రసాద్, కృష్ణ దంత వైద్యశాల నిపుణులు డాక్టర్ బి, కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, తోపాటు మార్కెట్ యార్డు డైరెక్టర్ కొలిశెట్టి నాగరాజా మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పబ్బతి సత్యనారాయణ, ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షులు కె,వి సుబ్బారావు ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, జెసిపి మహమ్మద్, ముచ్చర్ల వెంకటసుబ్బయ్య, ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్,వల్లం కొండు వెంకట రమణ, యర్రం రెడ్డి,పెద్ది సుధాకర్ సునీల్ కుమార్ నరసింహ, సుబ్బరాయుడు, ఆర్యవైశ్య వర్తక సంఘం ఉపాధ్యక్షులు యాదాల కృష్ణమూర్తి, దర్శి సుబ్బరాజ, శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య, రియల్ ఎస్టేట్ మీడియేటర్ వెంకటసుబ్బయ్య,తో పాటు పలువురు డాక్టర్లు నాయకులు హాస్పటల్ సిబ్బంది, వీఆర్వో ఆదినారాయణ, నారాయణస్వామి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com